PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 25.01.2013, శుక్రవారం

సంపుటి : 32 సంచిక : 34

పేజీలు : 12, వెల : ₹ 4

24 గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్

నెలలు తక్కువ బిడ్డా ?
సంరక్షణ కొరకు...

Dr. T. Ravikumar's
రిచ్ హాస్పిటల్
రవి చిన్నపిల్లల హాస్పిటల్

పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)



# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com

పాఠకులకు, ప్రకటనకర్తలకు, చందాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.
సం/-





- తండ్రి "విజయప్రస్థానం" నుండి పుట్టిన పోరాటం ఒకరిది
- ముత్తాతల నుండి వస్తున్న రాజకీయ వారసత్వం మరొకరిది..!

అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా తన ముద్దుల కొడుకుని కూర్చోబెట్టి తన కోరికేమిటో చెప్పకనే చెప్పింది పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ. వై.యస్. మరణం తరువాత "జగన్" పురోగమనాన్ని తన శాయశక్తులు ఒడ్డి అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్న ఈ ఇటలీరాణి భావిభారత ప్రధానిగా నెహ్రూ కుటుంబ వారసుడిని చూడాలనే ఆకాంక్షను తేటతెల్లం చేసింది. వారసత్వ రాజకీయం ఒక్క 'నెహ్రూ' కుటుంబానికే తప్ప ఇంకెవ్వరికీ లేదని శాసిస్తున్నట్లుందీ నియంత.

యువతకు పెద్దపీట వేయాలి, యువతరం రాజకీయాల్లోకి రావాలి, యువ నాయకత్వం భారతదేశాన్ని పరిపాలించాలని పదేపదే చెప్తున్న రాహుల్‌గాంధీ అర్హత ఏమిటి..? కేవలం జవహర్‌లాల్ నెహ్రూ మునిమనవడిగా, ఇందిరాగాంధీ మనవడిగా, రాజీవ్‌గాంధీ కుమారుడిగా అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షపదవిని 42యేళ్ల ప్రాయంలోనే (మిగతా 8వ పేజీలో)

# సమర్థుడెవరు..?

## పోలీస్ దొర...
## పర్యటనలో రహస్యమేంటో?



డిజిపికి గులాబీలతో స్వాగతం పలుకుతున్న వ్యాన్ మెమోరియల్ పోలీస్ స్కూల్ విద్యార్థులు

రాష్ట్ర డిజిపి వేణుంబాక దినేష్‌రెడ్డి మూడురోజుల పాటు నెల్లూరులోనే గడిపారు. మంగళ, బుధవారాలలో పూర్తిగా ఈ జిల్లాలోనే గడిపిన డిజిపి గురువారం హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆయన సెలవుపెట్టి అనధికారికంగా నెల్లూరొచ్చారు. కాబట్టే పోలీసు అతిథిగృహంలో బసచేయకుండా మాగుంట గెస్ట్‌హౌస్‌లో దిగారు. కాకపోతే మన ఎస్పీ బి.వి.రమణకుమార్ డిజిపి అనధికారిక పర్యటనను అధికారికంగా మార్చేసారు. ఆయన కోసం యూనిసెఫ్, క్యాప్ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.

ఓ పక్క తెలంగాణ సమస్య సెగలు కక్కుతుంది. టైంబాంబు ఏ నిముషంలో పేలుతుందో తెలియన్నట్లుగా పరిస్థితి వుంది. మరోపక్క ఓవైసీ సోదరులను అరెస్ట్ చేసిన నేపథ్యంలో పాతబస్తీ ఎప్పుడు మండుతుందో (మిగతా 5వ పేజీలో)

## తేల్చడం కాదు... నాన్చడమే!



- తెలంగాణ ఆశలపై నీళ్ళు
- వారాలు, నెలలకు సరికొత్త లెక్కలు చెప్పిన ఆజాద్
- 28వ తేదీ డెడ్‌లైన్ పొడిగింపు
- తెలంగాణ అంశం ఇక అంతరంగాలు సీరియలే

బాక్సింగ్‌రింగ్‌లో ఇద్దరు బాక్సర్లు పోటీకి సిద్ధంగా వున్నారు. గ్యాలరీలో వేలాదిమంది ప్రేక్షకులు ఎవరు గెలుస్తారా అని ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. పోటీ మొదలుకావడానికి టైం దగ్గరపడుతోంది. కరెక్ట్‌గా విజిల్ వూదాల్సిన టైంకు రెఫరీ ఇప్పుడే వస్తాను, మీ పోటీని మళ్లీ పెడతానని వెళ్లిపోయాడనుకోండి... బాక్సర్లలోనే కాదు, చూస్తున్న ప్రేక్షకుల్లో కూడా తీవ్ర నిరుత్సాహం నెలకొంటుంది.

ఇప్పుడు తెలంగాణ విషయంలో కూడా అలాంటి నిరుత్సాహకర వాతావరణమే చోటుచేసుకుంది. గత నెలలో తెలంగాణపై అఖిలపక్ష సమావేశం నిర్వహించినప్పుడు కరెక్ట్‌గా నెలరోజుల్లో తెలంగాణ మీద తాడోపేడో తేలుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి సుశీల్‌కుమార్ షిండే ప్రకటించారు. నెలకు ముప్ఫైరోజులే కాబట్టి అటు తెలంగాణ నాయకులు, ఇటు సీమాంధ్ర నాయకులు అదే లెక్కలో వుండి 28వ తేదీ ఏం జరగబోతుందోనని టెన్షన్‌గా ఎదురుచూస్తున్నారు. నెలరోజులని మాట చెప్పారు కాబట్టి షిండే కూడా ఆరోజుకు ఏదో ఒకటి చెప్పేయాలనే తొందరలోనే వుండినాడు. ఈ నేపథ్యంలోనే శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన నివేదికను ముందేసుకుని ఒకటికి నాలుగుసార్లు చదివి ఏం చేయాలనేదాని మీద బుర్రబద్దలు కొట్టుకున్నారు. ఒక దశలో తెలంగాణకు కేంద్రం పచ్చజెండా వూపబోతుందనే సంకేతాలు వచ్చాయి. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారని కొందరు, కాదు పదేళ్లపాటు తెలంగాణ, సీమాంధ్రలకు ఉమ్మడి రాజధానిగా పెడతారని మరికొందరు వాదించారు. తెలంగాణ ఇవ్వకుంటే తలలు తెగుతాయని తెలంగాణ నాయకులు అంటే, తెలంగాణ ఇస్తే రాష్ట్రం అగ్నిగుండమేనని సీమాంధ్ర నాయకులు హెచ్చరించారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో కీలకంగా పనిచేసిన కొందరు సీమాంధ్ర మంత్రులు సైతం కేంద్రం తెలంగాణకు అనుకూలంగా వుందన్నట్లు మాట్లాడారు. అంతేకాదు కేంద్రం నిర్ణయాన్ని తాము వ్యతిరేకించలేమని కూడా చేతులెత్తేసారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా సరే 28వ తేదీ షిండే నోట తెలంగాణ ప్రకటన ఖాయమనుకుంటారు.

కాని షిండేకు గడువు సమీపిస్తున్న సమయంలో, చలికాలం లోనూ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం (మిగతా 5వ పేజీలో)

### ప్రతి లావాదేవీలకు...

# రిజిస్ట్రేషన్లు తప్పనిసరి

**వివాహాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి**



నెల్లూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1 ఐ.విజయరాణి

ప్రతి లావాదేవీలను ప్రజలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే చట్టబద్ధత వుంటుందని, సాక్ష్యాధారాలకు ఉపకరిస్తుందని నెల్లూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1 ఇలక విజయరాణి తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డి.ఐ.జి కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ గత డిసెంబర్ నెల 1వ తేదీన పదోన్నతిపై నెల్లూరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టారు. సోమవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 2012-13 ఆర్థిక సంవత్సరానికి మార్చినాటికి 57.23కోట్లు ఆర్థిక నిర్దేశలక్ష్యంగా కేటాయించిందన్నారు. గత డిసెంబర్ నెలాఖరుకు 42.35కోట్లు లక్ష్యంకాగా 26.75కోట్లు సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ భూం పడిపోయిన కారణంగా రిజిస్ట్రేషన్లు చాలా వరకు తగ్గాయన్నారు.

హిందూ వివాహాలను ప్రతి జంట తప్పనిసరిగా సంబంధిత రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిష్టర్లు చేయించుకుంటే చట్టబద్ధత వుంటుందన్నారు. కేవలం విదేశాలకు వెళ్ళేవారు మాత్రమే రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారన్నారు. రిజిష్టర్ మ్యారేజీ వల్ల హక్కులు సంక్రమిస్తాయన్నారు. కళ్యాణ మండపాలు, దేవాలయాలు, గృహాల్లో వివాహాలు చేసుకున్నా తప్పనిసరిగా వివాహాన్ని రిజిష్టర్ చేయించుకుంటే చట్టపరంగా ఆస్తుల యందు, పంపకాలలో హక్కు కలుగుతుందన్నారు. వేర్వేరు మతాలకు చెందిన వారికి స్పెషల్ మ్యారేజీ చట్టం క్రింద రిజిష్టరు పెళ్లిళ్లు చేస్తామన్నారు. నెల్లూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో 2012 డిసెంబర్ నాటికి 641 రిజిస్టర్ మ్యారేజీలు జరిగాయన్నారు.

నేటి సమాజంలో మహిళలు వరకట్నాలకు బలౌతున్నారని, సరైన ఆధారాలు లభించక నేరస్తులు తప్పించుకుంటున్నారన్నారు. రిజిష్టర్ మ్యారేజీకి చట్టబద్ధత వుందన్నారు. కాబట్టి అందరూ రిజిస్ట్రార్ వివాహాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారామె.

# బలహీనవర్గాలే మా బలం

**--- దేశం నేతలు సోమిరెడ్డి, బీద ---**



ప్రమాణస్వీకారం చేస్తున్న బి.సి.సెల్ కార్యవర్గ బృందం

మంగళవారం నెల్లూరులోని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ బి.సి. సెల్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సెల్‌కు అధ్యక్షుడిగా అన్నం దయాకర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఊరందూరు సురేంద్ర బాబు, అల్లం వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శిగా గుడిపల్లి నారయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మహంకాళి వెంకట రమణయ్య, కండె మస్తానయ్య మునస్వామి, కార్యదర్శులుగా తంగిళ్లపల్లి వెంగయ్య, జాగాబత్తిన రవి, ప్రచారకార్యదర్శులుగా వై.కాంతారావు, బడుగు వెంకయ్య, గొట్టం బ్రహ్మయ్య, కోశాధికారిగా నలగర్ల వెంకయ్య, కార్యవర్గసభ్యులుగా పోలుబోయిన మాల కొండయ్య, రావుల వెంకటేశ్వర్లుగౌడ్, పాకాల శ్రీనివాసులు తదితరులు ప్రమాణ స్వీకారం చేసారు.

పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ బలహీనవర్గాలే తెలుగుదేశంకు సంప్రదాయ బలమన్నారు. పార్టీకి మూలస్థంభాలే బి.సిలని, పార్టీకి వారితో విడదీయరాని బంధమేర్పడిందని, బి.సిలను రాజకీయంగా మరింతముందుకు తీసుకెళ్లేందుకే చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికలలో బి.సి.లకు వందసీట్లు అని డిక్లరేషన్ ప్రకటించారన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో బి.సి.లకు జిల్లాలో మూడు లేదా నాలుగుసీట్లు వస్తాయని, తమ సోదరులలో బీద మస్తాన్‌రావు మాత్రమే పోటీచేస్తారని మిగిలిన సీట్లలో సోదర బీసీలకు అవకాశం కల్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంకా కావలి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, కిలారి వెంకటస్వామినాయుడు, రావుల దశరథరామయ్యగౌడ్, నూనె మల్లిఖార్జునయాదవ్, ధర్మవరం సుబ్బారావు, ఒట్టూరు సంపత్‌రాజు, గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, అంచల వాణి తదితరులు పాల్గొన్నారు.

# కదిలింది..ఎర్రదండు...

**విద్యుత్ సర్‌ఛార్జీల పెంపుపై కలెక్టరేట్ ముట్టడి...ఉద్రిక్తత..**



విద్యుత్ సర్‌ఛార్జీల పెంపుపై నిరసనగా మంగళవారం వామపక్ష పార్టీలు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఎర్రదండుతో ఉద్రిక్తతకు దారితీసింది. సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్, న్యూడెమోక్రసీకి చెందిన వేలాదిమంది కార్యకర్తలు కలెక్టరేట్ కార్యాలయం గేటువద్ద బైఠాయించారు. రెండుగంటల పాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నినాదాలు చేశారు. ఆందోళనకారులను పోలీసులు అరెస్టుచేసి వ్యానుల్లో ఎక్కించారు. దీంతో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట జరిగింది. తోపులాటలో కొంత మంది మహిళా కార్యకర్తలు గాయపడ్డారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రస్సు గల్లంతవుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికి ప్రజల నెత్తిన 20వేల కోట్ల రూపాయల భారం వేసిందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శాంతియుతంగా ధర్నాచేస్తున్న తమను బలవంతంగా అరెస్టుచేయడం దారుణమన్నారు. సిపిఐ రాష్ట్ర నేత పముజుల దశరథ రామయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిన ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. ముందుగా స్థానిక ఎబియం కాంపౌండు నుండి కలెక్టర్ వరకు వామపక్షనేతలు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి వి.రామరాజు, ఎం.మోహన్‌రావు, కత్తి శ్రీనివాసులు, అరిగెల రమమ్మ, విజయమ్మ, కె.వినోద, టి.శ్రీనివాసులరెడ్డి, ఎం.పార్థసారథి, సి.హెచ్.ప్రభాకర్, కలిచేటి వెంకటేశ్వర్లు, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదుకోవడంలోనే ఆనందం

**వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**



కెనడా ప్రతినిధులతో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

జిల్లాలో ఎన్నో సేవాకార్యక్రమాలకు, మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కర్మ, కర్త, క్రియ అన్నీ తానే అయ్యి, దాతగా, సేవా కార్యక్రమాల నిర్మాతగా పేరు సంపాదించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 22వ తేదీ మంగళవారం నెల్లూరురూరల్ మండలం కనుపర్తిపాడు జడ్పీ హైస్కూల్‌లో వినూత్న సేవాకార్య క్రమం జరిగింది. స్లీపింగ్ చిల్డ్రన్ అరౌండ్ ది వరల్డ్(ఎస్‌సిఎడబ్ల్యూ) నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని పలుప్రాంతాల స్కూల్ విద్యార్థులకు స్కూల్‌కిట్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేసిన కెనడా దేశస్థుల బృందానికి విద్యార్థులు క్రమశిక్షణతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పదిమందికి సాయం చేయడంలో వున్న ఆనందం, ఆత్మసంతృప్తి మరెక్కడా వుండదన్నారు. తన ఒంట్లో చేవ వున్నంతవరకు ఇలాంటి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూనే వుంటానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చాలీచాలని వసతులతో చదువుతున్న విద్యార్థులకు చేయూతనందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కిట్స్ పంపిణీ చేస్తున్నామని, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉన్నతస్థానాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# మునిసిపల్ కమీషనర్ బిజీ..బిజీ...



బిల్‌కలెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కమీషనర్ టి.యస్.ఆర్. ఆంజనేయులు

నెల్లూరు నగర మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ టి.ఎస్.ఆర్ ఆంజనేయులు మంగళవారం పలు కార్యక్రమాల్లో బిజీ..బిజీగా పాల్గొన్నారు. రామలింగాపురంలో వున్న బిల్ కలెక్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజూ ఎంత పన్నులు వసూలయ్యాయన్న విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది వడ్డీ రాయితీ లేదనే విషయాన్ని ప్రచారం చేయమని సిబ్బందిని ఆదేశించారు. మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన క్యాంటీన్‌ను ఆయన పరిశీలించారు. ఆహార పదార్థాల తయారీలో నాణ్యత పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన నగరంలోని హరనాథపురం, మాగుంటలేఅవుట్, మినీబైపాస్ రోడ్డు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలను పరిశీలించారు. ఖాళీస్థలాల్లోని నీటిని తోడివేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఖాళీస్థలాల యజమానులకు నోటీసులు జారీచేసి వారిలో స్పందన రాకుంటే తామే నీటిని తోడి వేసి స్థలాలను స్వాధీనం చేసుకుంటామన్నారు. ఆస్తులలో బోర్డులు పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. చిన్నబజార్‌లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్‌కాంప్లెక్స్ మిద్దెమీద గదులను అద్దెకు ఇచ్చేందుకు వేలం పెట్టగా వేలానికి వచ్చిన వారు సిండికేటై తక్కువ ధరకు పాడాలని చూడగా, ఆ ప్రాంతంలో ఎక్కువ అద్దెలు వచ్చే అవకాశముందని కమీషనర్ వేలం పాటను 28వతేదీకి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ భాగ్యలక్ష్మి, ఆర్‌బలు శ్రీనివాసులు, కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్స్ అసోసియేషన్(ఏపీఓ) 2013 క్యాలెండర్‌ను డ్వామా పిడి ఎం.గౌతమి మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అసోసియేషన్ నాయకులు జ్ఞానప్రకాష్ పివీ నారాయణ, కిషోర్ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version



## జిల్లాలో...
# ఎవరి జాగ్రత్తల్లో వాళ్ళు

### మేకపాటి వ్యవహారంతో తలలు పట్టుకుంటున్న వైకాపా నేతలు









వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మేకపాటి సోదరులకు చాలా విలువ, గౌరవం ఇచ్చాడు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రస్థాయిలో రాజకీయంగా ప్రాధాన్యతనిస్తున్నాడు కూడా! జగన్ కాంగ్రెస్ నుండి బయటకు రాగానే ఆయనతో పాటు మేకపాటి సోదరులు వచ్చేసారు. ఎంపి, ఎమ్మెల్యే పదవులను సైతం వదులుకోవడానికి సిద్ధపడ్డారు. వై.యస్ దయతో పదవులు పొందిన ఎంతోమంది నాయకులు కాంగ్రెస్‌లోనే వుండిపోయి జగన్‌ను తూలనాడినా మేకపాటి సోదరులు మాత్రం ఆయన వెంటే నడిచారు. కాబట్టే ఆ సోదరులకు ప్రాధాన్యతనివ్వడంలో తప్పులేదు.

జగన్ పెద్దపీట వేసినప్పుడు దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మేకపాటి సోదరుల మీద వుంది. కాని వాళ్ల వ్యవహారం పేనుకు పెత్తనం ఇచ్చిన చందాన వుందనే విమర్శలు ఆ పార్టీలోనే వినపడుతున్నాయి. తనను నమ్మి వచ్చినందుకు జగన్ వారికి జిల్లాలో ఒక ఎంపీ సీటుతో పాటు రెండు ఎమ్మెల్యే సీట్లు వరం ఇచ్చేశాడు. రాష్ట్రంలోనే ఇంకెవరికీ కూడా ఆయన గ్యారంటీ ఇవ్వలేదు. మేకపాటి రాజమోహన్‌రెడ్డికైతే పార్టీలో పెద్దపీట వేసి పెద్ద మనిషిగా గౌరవం కల్పించారు. పార్టీపరంగా తీసుకునే కీలక నిర్ణయాలలో వారి అభిప్రాయాలకు విలువనిస్తున్నారు.

రాష్ట్రస్థాయిలోనే మేకపాటికి ప్రత్యేకగుర్తింపు దక్కుతున్నప్పుడు జిల్లాలో వారికి గ్రూపులు, వర్గాలు ఎందుకు? ప్రత్యేకంగా వర్గరాజకీయాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఏముంది? పార్టీలో వున్న నాయకులు, కార్యకర్తలందరు కూడా మేకపాటిని గౌరవిస్తున్నప్పుడు, ఆయనను రాష్ట్రస్థాయిలో చూస్తున్నప్పుడు జిల్లా స్థాయిలో గబ్బు రాజకీయాలు అవసరమా?

ఇప్పుడు జిల్లాలో చూస్తే కాంగ్రెస్, తెలుగుదేశంలలో వర్గరాజకీయాల చర్చలేదు. కేవలం వైయస్సార్ కాంగ్రెస్‌లో మాత్రమే వర్గరాజకీయాల రొంపి వున్నట్లు తెలుస్తుంది. ఈ జిల్లాలో మేకపాటి సోదరులే కాదు, జగన్ వెంట మొదట్లోనే నాయకులెందరో వున్నారు. నెల్లూరురూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి... నగరంలో అనిల్‌కుమార్‌యాదవ్... పార్టీ పరంగా మొదటనుండి కార్యక్రమాలు నిర్వహిస్తున్నది వాళ్లే! నెల్లూరులో ఆనంను తట్టుకుని నిలబడగల నాయకులెవరూ లేరు. మేకపాటి సోదరులకు కూడా సాధ్యం కాదు. రాజకీయంగా బ్యాక్‌గ్రౌండ్ లేకపోయినా కోటంరెడ్డి కొంత తట్టుకుని పోరాడగలుగుతున్నాడు. కాని వాళ్లనూ ప్రశాంతంగా పనిచేసుకోనీయడం లేదు మేకపాటి సోదరులు. వాళ్లకు పోటీ అన్నట్లు ఇద్దరు నాయకులను రంగంలోకి దించివున్నారు. కావలిలో చూస్తే మొదటే వచ్చిన కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిని తిరిగి కాంగ్రెస్‌లోకి పంపే దాకా మేకపాటి బ్రదర్స్ నిద్రపోలేదు. (మిగతా 5వ పేజీలో)

## • భద్రత లోపించిన రైలు ప్రయాణం



# రైళ్లలో గంజాయి రవాణా

*రైళ్లలో జోరుగా గంజాయి రవాణా యథేచ్ఛగా జరుగుతుంది... అదీ స్లీపర్ క్లాసుల గుండా! నేడు రైలు ప్రయాణంలో భద్రత లేకుండా పోయింది.*

సామాన్య పేద మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా రైలు ప్రయాణంపైనే ఆధారపడతారు. బస్సు ఛార్జీల కంటే రైలు ఛార్జీలు తక్కువగా వుంటాయని, కాని ఆ ఆశ కూడా లేకుండాపోయింది. జనవరి 21 నుంచి రైలుఛార్జీలు పెంచారు. అయినా కూడా రైలు ప్రయాణం సుఖంగా వుంటుందని, తక్కువకాలంలో గమ్యాన్ని చేరుకోవచ్చని రైలు ప్రయాణంపైనే మక్కువ చూపుతారు. ఈమధ్య నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌కు సమీపంలో తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లోని స్లీపర్‌క్లాస్ భోగిలో మినిగ్యాస్‌సిలిండర్ పేలి అమాయకులైన ప్రయాణీకులు కొంతమంది కాలిమసైన సంఘటనలు చూస్తుంటే భద్రత కరువైందనే చెప్పాలి. ఈ ఘోరప్రమాదానికి కారణం ఎవరు... అంటే సమాధానం లేదు... ఉండదు!

ఈ నాగరిక ప్రపంచంలో యువత చెడుమార్గాలకు బానిసలై మైకంలో అత్యాచారాలు చేస్తూ నిండుజీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొంతమంది యువకులు చదువుకు స్వస్తిచెప్పి గంజాయి ప్రపంచంలో మునిగితేలుతున్నారు. గంజాయి వివిధ రైళ్ల ద్వారా చెన్నైకి రవాణా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కలకత్తా, ఢిల్లీ నుంచి వచ్చే హౌరా, భువనేశ్వర్, యశ్వంత్‌పూర్, తమిళనాడు ఎక్స్‌ప్రెస్ తదితర ఉత్తరభారతదేశం నుండి వచ్చే రైళ్ల రిజర్వేషన్ బోగీల గుండా గంజాయి రవాణా జరుగుతున్నట్లు సమాచారం. కొంతమంది అక్రమ సంఘంగా ఏర్పడి సూట్‌కేసుల గుండా గంజాయిని తరలిస్తున్నట్లు తెలుస్తోంది. నగరంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు వినికిడి. దీన్ని అరికట్టేందుకు రైల్వే పోలీసులే కాకుండా, సివిల్, ఎక్సైజ్ పోలీసులు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది.

# నాన్‌స్టాప్ న(క)ష్టాలు




**ఒకప్పుడు నెల్లూరు ఆర్టీసీ రీజియన్ లాభాల్లో వుండేది. ఈమధ్య కాలంలో నష్టాలు వెంటాడుతున్నాయి. ఓ పక్క ప్రైవేట్ ట్రావెల్స్ ఆదాయంలో వుంటే... ఆర్టీసీకి నష్టాలెందుకొస్తున్నట్లో? అంటే ఖచ్చితంగా నిర్వహణా లోపమే!**

ప్రైవేట్ ట్రావెల్స్, ఆటోల దెబ్బకు ఆర్టీసీ రాబడికి బాగా గండి పడుతోంది. ముఖ్యంగా గ్రామప్రాంతాలన్నింటిని ఆటోలు ఆక్రమించేసాయి. ఇంతకుముందు ఆర్టీసీ బస్సులు నడిచే రూట్లలో ఇప్పుడు ఆటోలు రాజ్యమేలుతున్నాయి. ఆటోల దెబ్బకు ఆర్టీసీవాళ్లు కొన్ని రూట్లలో బస్సులను రద్దు చేసేసారు.

ఇక నాన్‌స్టాప్ బస్సులది ఓ వరుస. నాన్‌స్టాప్, బైపాస్‌రైడర్‌ల పేరుతో కొన్ని బస్సులను నడుపుతున్నారు. నెల్లూరు నుండి తిరుపతికి ఎన్నో నాన్‌స్టాప్‌లు, బైపాస్‌రైడర్‌లు వున్నాయి. నెల్లూరు నుండి గూడూరుకు ప్రతిరోజూ ఎంతోమంది ప్రయాణిస్తుంటారు. ఈ బస్సులు గూడూరు బస్టాండ్‌లోకి పోవు. కనీసం గూడూరు బైపాస్‌లో దిగుతామని ప్రయాణీకులు మొరపెట్టుకున్నా కండక్టర్లు ఎక్కించుకోవడం లేదు. ఈ నాన్‌స్టాప్‌లు ఫుల్‌గా పోతున్నాయా అంటే అదీ లేదు. సగానికిపైగా బస్సు ఖాళీగానే వుంటుంది. గూడూరు మధ్యలో వెంకటాచలం, మనుబోలు బైపాస్‌లోనే వున్నాయి. ఆ ఊర్లకు వెళ్లే ప్రయాణీకులను ఎక్కించుకుని బైపాస్‌లోనే దించవచ్చు. కాని బస్సుల్లో ఎక్కించకోనందువల్ల ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇక ఆర్టీసీ నష్టాల్లో వుందంటే వుండదా?

నష్టాల నివారణ కోసం ఆర్టీసీ యాజమాన్యం ఎన్నో కొత్త ప్రయోగాలు చేస్తున్నా... అవి సత్ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్‌తో పోటీ పడలేక, కొన్ని రూట్లలో బస్సులు నడపలేక ఆర్టీసీ స్వయంగా ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుంది. ఇదంతా వారి స్వయంకృతాపరాధమే!

## • ఢిల్లీలో చలిని మించిన సెగలు

# తెలంగాణపై తేలుస్తారా? ముంచుతారా?

తెలంగాణ అంశం ఢిల్లీలో చలిని మించి సెగలు కక్కిస్తున్నట్లుంది. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు, సీమాంధ్రలో కదలికలు... తెలంగాణ వాదుల ఆగ్రహావేశాలు, ప్రత్యేకరాష్ట్రంపై స్పష్టాస్పష్ట సంకేతాలు... వెరసి అనుమానపు అనిశ్చితిపై నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ నెలాఖరులోగా ఏం జరుగుతుందోనన్న చర్చలతో ప్రజాప్రతినిధులు తలమునకలవుతున్నారు. ప్రత్యేకతెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కేంద్రం సూచనప్రాయంగా సంకేతాలు ఇస్తున్న నేపథ్యంలో సమైక్యాంధ్ర ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు నెల్లూరుజిల్లా నేతలు సిద్ధమవుతున్నారు. సమైక్యవాదానికి మద్దతునిస్తూ పార్టీలకతీతంగా అందరూ గళంవిప్పి ఢిల్లీ నేతలకు తమ సత్తా చాటాలని పిలుపునిస్తున్నారు.

1973లో అప్పటి భారతదేశ ప్రధాని ఇందిరాగాంధీ చిన్నరాష్ట్రాల ఏర్పాటును వ్యతిరేకిస్తూ జీవోను విడుదల చేశారని, ప్రస్తుతం ఈ విషయాన్ని సోనియాగాంధీ దృష్టికి తీసుకెళ్లి తెలంగాణ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, సమైక్యవాదానికి మద్దతిస్తూ తమ వాదనను బలంగా వినిపించాలని, అప్పుడే తెలంగాణ ఏర్పాటుకు అడ్డుకట్ట వేయగలమని యోచిస్తున్నారు. రానున్న ఆదివారం వారందరికీ సమాధానం కాబోతుందని వార్త?

## సహకార ఎన్నికలకు..

# మోగిన నగారా



సహకార ఎన్నికల సమరం ప్రారంభమైంది. జిల్లాలోని 99ప్రాథమిక సహకార సంఘాలకు కొత్త పాలకవర్గాలను ఎన్నుకునేందుకు ఎన్నికల అథారిటీ అయిన జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ సోమవారం ఎన్నికల షెడ్యూలు విడుదల చేశారు. 99సహకార సంఘాల్లో సుమారు లక్షా 87వేల 854 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలు రెండుదఫాలుగా జరుగనున్నాయి. ఈ నెల 31న మొదటిదశలో 53సహకార సంఘాలకు, మలిదశలో ఫిబ్రవరి4న 46 సంఘాలకు ఎన్నికలు జరుగుతాయి. రెండు దశల ఎన్నికల అధికారిగా కలెక్టర్ ఉంటారు. ప్రతి సహకార సంఘాల్లో 13మంది డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. 13డైరెక్టర్ స్థానాల్లో 8ఓసీలకు, 2ఎస్సీలకు, 2బీసీలకు, 1ఎస్టీకు, ఓసి కేటగిరిలో ఇద్దరు ఓసి మహిళలకు, ఇద్దరు ఎస్సీ మహిళలకు అవకాశం ఉంటుంది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఓసిలు 400రూపాయలు,

### రెండు దశల్లో పోలింగ్


బిసిలు 200, ఎస్సీలు 100 రూపాయలు ధరావత్తు చెల్లించాల్సి వుంటుంది. ఎన్నికలు జరిగిన రోజునే ఫలితాలు వెలువడతాయి. గ్రామస్థాయిలో పట్టుకోసం ఈ ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి.

**మొదటిదఫా ఎన్నికల షెడ్యూలు:** *జనవరి 24 నుంచి నామినేషన్లు స్వీకరణ, 25 నామినేషన్లు పరిశీలన, 26న నామినేషన్ల ఉపసంహరణ, 31న ఎన్నికలు.*

**రెండోదఫా ఎన్నికల షెడ్యూలు:** *జనవరి 24న ఎన్నికల నోటిఫికేషన్, 28న నామినేషన్ల స్వీకరణ, 29న నామినేషన్ పరిశీలన, 30న నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 4న ఎన్నికలు.*

PDF Compressor Free Version






## అక్బరుద్దీన్ ఫార్ములా!

మతం కులం ఈ దేశానికి అరిష్టాలు. కులాల కంటే మతాల వలనే తగాదాలు ఎక్కువ. భారతదేశంలో వేల సంవత్సరాల నుండి హిందువులే వున్నారు. ఇతర ముస్లిం దేశాల దండయాత్రల వలన పిరికిహిందువులు పరాయి మతం స్వీకరించారు. పాతికకోట్ల మంది ముస్లింలు వందకోట్లమంది హిందువులను అంతం చేయగలరని అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. మన పాలకులు ఎంత చచ్చుసన్నాసులు కాకపోతే అతను అంత ధైర్యంగా మాట్లాడుతాడు. అక్బరుద్దీన్ ఇంత ఘోరంగా మాట్లాడితే లౌకికవాద పార్టీలమని చెప్పకునే నాయకులు నోరు మెదపలేదేం!

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

## దేశాన్ని నాశనం చేస్తుంది

అధికారం కోసం దేశాన్నయినా తాకట్టుపెట్టగల గుణం ఒక్క కాంగ్రెస్ పార్టీకే వుంది. కేవలం ఓట్లు, సీట్లే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ ఆంధ్రప్రదేశ్‌ను విభజించాలనుకుంటుంది. కేంద్రంలో రెండుసార్లు యూపిఏ ప్రభుత్వ ఏర్పాటుకు కారణం మన రాష్ట్రమే. కాని దానికి తగిన బహుమానం గానేమో మన రాష్ట్రాన్ని యూపిఏ ప్రభుత్వం అధోగతి పాల్జేసింది.

జె.ఎల్.రమేష్, కలిగిరి.

## ఇంతఘోరమా?

కరెంట్‌ఛార్జీలు పెంచితే బిల్లులు పెరగడం, కట్టడం సబబే! కాని కరెంట్ ఛార్జీలను పెంచకుండానే ఇప్పుడు వస్తున్న బిల్లులను చూస్తుంటే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. వాడుకున్న కరెంట్‌కు 150రూపాయలు బిల్లు అయితే, సర్‌ఛార్జీల క్రింద మరో 850రూపాయలు వేసి వెయ్యిరూపాయల బిల్లు పంపిస్తున్నారు. ఇది ఉదాహరణ మాత్రమే. సామాన్యుల ఇళ్లకు సైతం ఇప్పుడు వేల రూపాయల్లో కరెంట్ బిల్లులు వస్తున్నాయి. ఇదెంత ఘోరం.

నడిమూరు సుందరరామ్మూర్తి, శ్రీకాళహస్తి.

## షిండే నోటిదురద

బిజేపీ, ఆరెస్సెస్‌లు హిందూ ఉగ్రవాదాన్ని పోషిస్తున్నాయని కేంద్ర హోంమంత్రి షిండే అనడం ఆయన నోటి దురుసుతనమే! మతాలకు ఉగ్రవాదం వుండదనే సంగతి ఈ పెద్దమనిషికి తెలియదా?

వల్లెపు నారాయణయాదవ్, నెల్లూరు.

# 'ప్రభా'తం

ప్రజాస్వామ్యంలో రాజరికం... ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం వుంది. సైనికపాలన, కమ్యూనిస్టు పాలన, నియంత పాలనలున్నాయి. మరి ప్రజాస్వామ్యంలో రాజరికపాలన ఎక్కడుంది? అనే ప్రశ్న రావచ్చు. అదెక్కడో లేదు, మన దేశంలోనే వుంది. ప్రజాస్వామ్యం ముసుగులో రాజరికం అమలవుతూనే వుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఈ ఆరున్నర దశాబ్దాలకాలంలో కాంగ్రెస్‌పార్టీ ద్వారా మనం అలాంటి ప్రజాస్వామ్య ముసుగు తగిలించుకున్న రాజరికాన్ని చూస్తూనే వున్నాం.

జైపూర్ కేంద్రంగా కాంగ్రెస్‌పార్టీ నిర్వహించిన 'చింతన్‌శిబిర్'లో పెద్దగా చించిందేమీ లేదు. కేవలం రాహుల్‌గాంధీకి పార్టీలో నెంబర్‌టూగా పట్టాభిషిక్తుడిని చేయడానికి మాత్రమే ఈ శిబిరం నిర్వహించినట్లుంది. ఇప్పటివరకు కాంగ్రెస్‌పార్టీకి పదిమంది ప్రధానకార్యదర్శుల్లో ఒకడిగా వున్న రాహుల్‌గాంధీకి పదోన్నతి కల్పించడమే ఈ శిబిరం లక్ష్యంగా కనిపించింది. ఆయనను పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించి బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకుని కాంగ్రెస్ నాయకులు తమ ఆనందోత్సాహాలను చాటుకున్నారు. ఇక 2014ఎన్నికలలో ఆయనే ప్రచార బాధ్యతలు చేపట్టాలని చింతనా శిబిరం సాక్షిగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేసారు. కాంగ్రెస్‌పార్టీలో ఒక విశిష్ట సంస్కృతి వుంది. అధిష్టానం తలలో వున్న ఆలోచనను కార్యకర్తలు, నాయకుల నోటిద్వారా చెప్పిస్తారు. వారు కోరారు కాబట్టి, వారి ఆకాంక్షలను మన్నించి వారు కోరినట్లే చేస్తారు. కాబట్టి రేపు దేశవ్యాప్తంగా కూడా రాహుల్‌గాంధీయే కాంగ్రెస్ ప్రచార బాధ్యతలు నిర్వహించనున్నారు.



## ఉయ్యాల వారసత్వం!

రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పూర్వ వైభవమనేది వట్టి మాటే! నరేంద్ర మోడీ ప్రజాదరణ ముందు రాహుల్ యువనాయకత్వ ప్రచారం పనిచేయకపోవచ్చు. 2014 ఎన్నికలలో కాంగ్రెస్‌ను గద్దెక్కించడం రాహుల్ గాంధీకి పెద్ద సవాల్!

రాహుల్‌గాంధీ బృందావనంలో పుంచిన పువ్వు లాంటివాడు. కాని మా కార్యకర్తలు అడవిలో పూచిన పువ్వులు, నాయకత్వం ఒకరిస్తే వచ్చేది కాదు... మనంతట మనం నిర్దేశించుకునేది అని నరేంద్రమోడి చాలాకాలం క్రితం చెప్పారు. రాజకీయాలను తీసి పక్కనెపెడితే ఆయన అన్న మాట నూటికి నూరుపాళ్లు నిజం. ఇందిరమ్మ మనుమడు కాకపోయివుంటే, రాజీవ్‌గాంధీ కొడుకు కాకపోతే కాంగ్రెస్‌లో రాహుల్‌గాంధీ పరిస్థితి ఏంటి? కనీసం ఒక ఎమ్మెల్యే టిక్కెట్ అన్నా ఇస్తారా?

దేశంలో వారసత్వ రాజకీయాలు, కుటుంబ బానిసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ఏకైక జాతీయ పార్టీ కాంగ్రెస్. ఆయా రాష్ట్రాలలో ఎన్నో ప్రాంతీయ పార్టీలలో వారసత్వ రాజకీయాలున్నాయి. కాని జాతీయస్థాయిలో మాత్రం వారసత్వ రాజకీయాలను పెంచి పోషిస్తున్నది కాంగ్రెస్సే! ఆ పార్టీకి యువనాయకత్వం కావాలంటే, రాహుల్‌ను మించిన యువనాయకుడు ఆ పార్టీలో లేడంటే ఇంతకన్నా సిగ్గుచేటైన విషయం ఇంకొకటి వుంటుందా? సరే దేశంలో కాంగ్రెస్ నెహ్రూ కుటుంబ పార్టీగా మారిపోయింది. కుటుంబపాలన జాడ్యం నుండి ఆ పార్టీ ఇప్పట్లో బయటపడే అవకాశాలులేవు. 2014లో రాహుల్‌ను ప్రధానిగా చూసి మురిసిపోవాలనేది కాంగ్రెస్ పార్టీలో ప్రతిఒక్కరి జీవితాశయంగా మారిపోయింది. ఆ క్రమంలో భాగంగానే ఆయనను యుద్ధప్రాతిపదికన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిని చేయడం జరిగింది. 2014లో కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థిగా ఆయనను ప్రకటించడమనే లాంఛనం ఒకటి మిగిలి వుంది. ఎలాగూ ప్రక్రియ మొదలు పెట్టారు కాబట్టి దానిని కూడా త్వరలోనే పూర్తిచేసే అవకాశాలున్నాయి.

రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ భవిష్యత్తు ఏ విధంగా వుండబోతోందన్నది ఇప్పుడు పెద్దప్రశ్న! ఇందిరమ్మ కుటుంబం అంటే ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీలో ఇమేజ్ ఉందేమోగాని, ప్రజల్లో లేదు. కుటుంబాలను చూసి ఓట్లేసే రోజులు పోతున్నాయి. ప్రతి రాష్ట్రంలోను ప్రాంతీయపార్టీల హవా నడుస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ వంటి జాతీయ పార్టీలు సైతం పెద్ద సైజు ప్రాంతీయ పార్టీల స్థాయికి చేరుతున్నాయి. ఇప్పటికే వామపక్షాలు, ఇంకొన్ని జాతీయ పార్టీలు సైతం ఈ జాబితాలో చేరి వున్నాయి. కాంగ్రెస్‌పార్టీకి ఇప్పుడున్న స్థాయిని కాపాడడమే రాహుల్ ముందున్న పెద్దసవాల్. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో గత కొంతకాలంగా ఆయా రాష్ట్రాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారబాధ్యతలు చూస్తూ వచ్చింది రాహుల్‌గాంధీయే! ఏ రాష్ట్రంలో కూడా ఆయన ప్రచారం వల్ల కాంగ్రెస్ పార్టీ సాధించిన అద్భుతవిజయాలేవీ లేవు. ఒక రకంగా చూస్తే ఆయన ప్రచారం చేసిన చోటల్లా కాంగ్రెస్‌పార్టీ ఓడిపోయింది. అంతెందుకు ఈమధ్య జరిగిన ఉత్తరప్రదేశ్ ఎన్నికలనే ఉదాహరణగా తీసుకుందాం... రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయ్‌బరేలి నియోజకవర్గంలోనే కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోయింది. ఇక పలు రాష్ట్రాలలో సైతం కాంగ్రెస్ చతికిలబడగా, కాంగ్రెస్‌పార్టీ ఏ రాష్ట్రాలలోనన్నా గెలిచింది అంటే అది అక్కడి ప్రత్యర్థి పార్టీల బలహీనతే ప్రధాన కారణం. 2014ఎన్నికలు ప్రధాని అభ్యర్థి ప్రాతిపదికన జరుగనున్నాయి. బీజేపీ ఇప్పటికే నరేంద్రమోడీ అనే ఆయుధాన్ని ప్రయోగించడానికి సన్నాహాలు చేస్తుంది. రాజకీయ నాయకుడిగా కాదు, ఒక మంచి పరిపాలకుడిగా తానేంటో నిరూపించుకున్న నాయకుడు మోడీ! ఈరోజు దేశంలోని నాయకులందరిలో కూడా ప్రధానిగా ప్రజలు ఎక్కువ శాతం మంది కోరుకుంటున్న నాయకుడు. నరేంద్రమోడీని ఢీకొట్టాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్‌పార్టీ రాహుల్‌కు ఇప్పటికిప్పుడు పట్టాభిషేకం నిర్వహించింది. చాలా రాష్ట్రాలలో కాంగ్రెస్‌పార్టీ బలహీనపడింది. 2009 ఎన్నికల వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కు కంచుకోటలా వుండింది. ఇప్పుడు ఆ కంచుకోట కూడా కొట్టుకుపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, తమిళనాడు వంటి పెద్దరాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారపక్ష హోదాలో కాదు కదా కనీసం ప్రతిపక్షంగా కూడా లేదు. ప్రస్తుతం ఆ పార్టీ అధికారంలో వున్న రాష్ట్రాలలో పరిస్థితులు కూడా అంతగా అనుకూలంగా ఏమీ లేవు. అసలే ప్రస్తుత యూపిఏ సర్కార్ పట్ల దేశ వ్యాప్తంగా ప్రజలలో తీవ్ర నిరసన వ్యక్తమవుతున్న తరుణంలో రాహుల్‌కు 2014ఎన్నికలు అగ్నిపరీక్షగా నిలవనున్నాయి.

# 'అంతర్'జాతీయం

- ఇస్రో మాజీఛైర్మెన్ యు.ఆర్.రావుకు అమెరికా నుండి అరుదైన గౌరవం దక్కింది. అంతరిక్ష రంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 'శాటిలైట్ హాల్ ఆఫ్ ఫేమ్' బృందంలో సభ్యుడిగా ఆయనను ఎంపిక చేసారు. మార్చి 19న వాషింగ్టన్‌లో ఆయన ఈ బృందంలో ప్రవేశించనున్నారు. 40మంది అంతరిక్ష రంగ ప్రముఖ శాస్త్రవేత్తలలో ఆయన ఒకరుగా నిలవనున్నారు.
- భద్రతాపరమైన తనిఖీల కోసం అమెరికా విమానాశ్రయాల్లో వున్న ఫుల్‌బాడీ స్కానర్లకు అమెరికా మంగళం పాడనుంది. ఈ స్కానర్లు ప్రపంచవ్యాప్తంగా పెద్ద వివాదాస్పదమయ్యాయి. వీటితో ప్రయాణీకులను స్కానింగ్ చేయడమంటే వారిని నగ్నంగా చూడడమే. దీనిపై బాగా విమర్శలు రావడంతో జూన్ నుండి అన్ని విమానాశ్రయాలలో వీటిని తొలగించాలని అమెరికా నిర్ణయించింది.
- విదేశాల్లో వున్న భారతీయ శాస్త్రవేత్తలను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. విదేశాల నుండి శాస్త్రవేత్తలు వస్తే వారికి ఏడాదికి 55 లక్షల రూపాయల గౌరవ వేతనంతో పాటు, గరిష్టంగా మూడేళ్లపాటు అన్ని సౌకర్యాలతో వసతి కల్పించనున్నారు.
- అమెరికా అధ్యక్షుడిగా ఒబామా ఆదివారం రెండోసారి ప్రమాణస్వీకారం చేసారు. వైట్‌హౌస్‌లో సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జాన్‌రాబర్ట్స్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.
- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా రాజ్‌నాథ్‌సింగ్ ఎన్నికయ్యారు. అధ్యక్షరేస్ నుండి రెండోసారి నితిన్ గడ్కరీ తప్పుకున్నారు. రెండోసారి కూడా నితిన్‌నే అధ్యక్షుడిగా కొనసాగించేందుకు రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆయన మీద అవినీతి ఆరోపణలు రావడంతో చివరి నిముషంలో ఆయనను పక్కకు తప్పించి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఎంపిక చేసారు. ఈయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం కూడా ఇది రెండోసారి.
- ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం కేసులో హర్యానా మాజీసీఎం ఓంప్రకాశ్ చౌతాలా(78), ఆయన కుమారుడు అజయ్ చౌతాలా(51)లకు పదేళ్ల జైలుశిక్ష విధిస్తూ ఢిల్లీలోని సిబిఐ కోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. మరో 51మందికి కూడా శిక్షలు ఖరారు చేసింది. మొత్తం 53మంది దోషుల్లో 8మందికి పదేళ్లు, ఒకరికి ఐదేళ్లు, మిగతా నిందితులకు నాలుగేళ్లు శిక్ష విధించింది. 2001లో ఓంప్రకాశ్ చౌతాలా సీఎంగా వున్నప్పుడు 3206మంది జూనియర్ బేసిక్ టీచర్ల నియామకాలలో అర్హులను తప్పించి, అనర్హులకు పోస్టులు ఇచ్చారనే ఆరోపణలపై సీబీఐ విచారణ చేపట్టి అక్రమాలు నిజమేనని తేల్చింది.

# వార్త వ్యాఖ్య

వార్త :- మాకు సవాల్ కాదు. – రాహుల్ ప్రమోషన్‌పై బీజేపీ.
వ్యాఖ్య :- *ఆయన అడుగుపెడితే ఇంకా మేలనుకుంటున్నారా?*

వార్త :- పాక్‌పై భావోద్వేగ నిర్ణయాలు కూడదు. – రాహుల్.
వ్యాఖ్య :- *ఒక చెంపమీద కొడితే రెండోచెంప చూపించాలంటారా?*

వార్త :- డీజిల్ ధరల పెంపు వెనక్కి తీసుకోం. – కేంద్రమంత్రి మొయిలీ.
వ్యాఖ్య :- *ఇన్నిసార్లు పెంచారు... ఎప్పుడన్నా వెనక్కి తీసుకున్నారా? జనానికి అలవాటైపోయిందిలే!*

వార్త :- అవినీతికి ఏ.పి. రాజధాని. – పాదయాత్రలో చంద్రబాబు.
వ్యాఖ్య :- *ఫౌండేషన్ రాయిలేసింది మనమే కదా!*

వార్త :- సమైక్యగళం బలంగా వినిపించండి. – మంత్రి శైలజానాథ్.
వ్యాఖ్య :- *తలా ఒక మైక్ ఇచ్చి అరవమంటే సరి!*

వార్త :- ద్రవ్యోల్బణం యూపిఏ లోపమే. – ప్రధాని.
వ్యాఖ్య :- *అలాంటి లోపాలు చాలానే వున్నాయి.*

వార్త :- బీజేపీ, ఆరెస్సెస్‌ల ఆధ్వర్యంలో 'ఉగ్ర'శిబిరాలు. – హోంమంత్రి షిండే.
వ్యాఖ్య :- *నిజమైన ఉగ్రవాదులను గురించి కూడా మీరు ఇంత గట్టిగా మాట్లాడి వుండరు!*

వార్త :- ఛార్జీల పెంపు యోచన లేదు. – ఆర్టీసీ ఎం.డి ఖాన్.
వ్యాఖ్య :- *పనిలోపని... పెంచేయండి పనైపోతుంది. భారంలో భారమని భరిస్తారు.*

వార్త :- కాంగ్రెస్‌కు ప్రయోగశాల రాష్ట్రం. – అంబటి రాంబాబు.
వ్యాఖ్య :- *రాహుల్‌ను పీసీసీ అధ్యక్షుడిని చేసుంటే అదొక ప్రయోగంగా వుండేదేమో!*

వార్త :- లగడపాటి రాజకీయ జోకర్. – సీపీఐ నారాయణ.
వ్యాఖ్య :- *నయం... బ్రోకర్ అని అనలేదు.*

వార్త :- తెలంగాణ, సీమాంధ్ర మధ్య ఐక పొసగదు. – బీజేపీ కిషన్‌రెడ్డి.
వ్యాఖ్య :- *ఆ స్థాయిలో మంట పెట్టారన్నమాట.*

PDF Compressor Free Version



## నాన్చడమే!

(మొదటిపేజీ తరువాయి)

వేడెక్కుతున్న తరుణంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడు గులాంనబీ ఆజాద్ ఆ సెగలపై చల్లటినీళ్లు కుమ్మరించాడు. వారం అంటే ఏడురోజులు, నెలంటే ముప్పైరోజులు అనే లెక్కలకు ఆయన సరికొత్త నిర్వచనం చెప్పాడు. నెలంటే 30 రోజులే అని అనుకోబళ్లేదని, ఓ పది, ఇరవై రోజులు అటూ ఇటుగా వుండొచ్చని కూడా చెప్పారు. ఆజాద్ ప్రకటనతో 28వ తేదీ టెన్షన్‌కు తెరపడింది. ఆయన మాటతో తెలంగాణనేతల గుండెల్లో రాయి పడింది. కాంగ్రెస్‌పార్టీ మరోసారి మమ్మల్ని మోసం చేసిందంటూ తెలంగాణ నేతలు కారాలు మిరియాలు నూరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా గబ్బుపట్టింది. ఎన్నికలు జరిగితే పరువు దక్కించుకునే స్థాయిలో కూడా సీట్లు వచ్చేలాలేవు. రాష్ట్రంలో పార్టీని ఏంచేసి బ్రతికించుకోవాలనే దానిపై అధిష్టానం పూర్తిగా దృష్టిపెట్టింది. తెలంగాణ విషయంలో ఏ దిశగా నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్‌కు లాభముంటుందో ఆ దిశలోనే నిర్ణయముంటుంది. రాష్ట్రం ఎటుపోయినా ఇబ్బంది లేదు. పార్టీ ప్రయోజనాలే ముఖ్యం. కాబట్టి వారి ప్రయోజనాలపై ఒక స్పష్టత వచ్చేదాకా తెలంగాణను తేల్చడం వుండదు... నాన్చడమే!

## రహస్యమేంటో?

(మొదటిపేజీ తరువాయి)

తెలియని పరిస్థితి. ఇంత టెన్షన్ వాతావరణం రాష్ట్రంలో నెలకొన్నప్పుడు డిజిపి ప్రశాంతంగా మూడురోజులు నెల్లూరులో ఎలా వుండగలిగాడు అన్నదే సందేహం. దినేష్‌రెడ్డికి దైవభక్తి ఎక్కువ. భగవంతుని సంకల్పం వుంటే ఏదైనా నెరవేరుతుందని నమ్ముతారు. రేపు 28వతేదీ తెలంగాణపై కేంద్రం ప్రకటన చేసాక రాష్ట్రం ఏ స్థాయిలో తగలబడుతుందోననే ఆందోళనకర వాతావరణం నెలకొని వుంది. 28వ తేదీ తర్వాత తలెత్తబోయే పరిణామాలను ఎదుర్కోవడానికి మానసికంగా సిద్ధమయ్యేందుకే డిజిపి ముందుగా మూడురోజులు ప్రశాంతంగా దైవచింతనతో గడపాలనుకున్నారు. అందుకోసమే తాను పుట్టిపెరిగిన నెల్లూరొచ్చారు. స్వగ్రామానికి వెళ్లడంతో పాటు శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం, జొన్నవాడ కామాక్షమ్మ దేవస్థానం, సండేమార్కెట్ వద్దగల సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, పెంచలకోనలోని పెనుశిల నరసింహస్వామి దేవస్థానం, గొలగమూడిలోని వెంకయ్యస్వామి ఆశ్రమాలను దర్శించారు. రహస్యంగా కావలి సమీపంలోని చేవూరు వద్దగల రామదూత ఆశ్రమానికి కూడా వెళ్లినట్లు సమాచారం. అలాగే బుధవారం రాత్రి కుటుంబసభ్యులతో కలసి ఎస్2లో 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాను కూడా తిలకించారు. ఒక డిజిపి స్థాయి అధికారి సాధారణ ప్రేక్షకుడిలాగా థియేటర్‌కెళ్లి సినిమా చూడడం గొప్పవిషయమే!

తెలంగాణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన దృఢచిత్తం, మానసిక ధైర్యం కోసమే ఆయన ఈ అనధికారిక పర్యటన పెట్టుకున్నట్లు వినికిడి.

## ఎవరి జాగ్రత్తల్లో వాళ్ళు

(3వ పేజీ తరువాయి)

ఆత్మకూరులో చూస్తే బలమైన నాయకుడనుకున్న కొమ్మి లక్ష్మయ్యను వెంకటగిరికి వెళ్లేలా చేసారు. సర్వేపల్లిలో సైతం కాకాణి గోవర్ధన్‌రెడ్డికి పొగబెట్టే పనులు చేస్తున్నారని టాక్. గూడూరు, సూళ్లూరుపేటలలో సైతం మొదటి నుండి పార్టీని కనిపెట్టుకున్న వాళ్లను కాకుండా కొత్తోళ్లను ఎగదోలుతున్నారని సమాచారం. ఒక్క కోవూరులో తప్పితే మేకపాటి సోదరులు మిగతా అన్ని నియోజకవర్గాలలోనూ వేలుపెట్టి గెలుకుతున్నారని వైకాపా కార్యకర్తలే వాపోతున్నారు. వీళ్ల గెలికే వర్గరాజకీయాల పోరు పడలేక ఆయా నియోజకవర్గాల నేతలు రేపు ఎన్నికలు, టిక్కెట్లను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తపడడం మొదలుపెట్టారు.


జిల్లా స్థాయిలో రాజకీయం చేసి నాయకులను, కార్యకర్తలను కంట్రోల్ చేయగలిగే సత్తా, సీనూ రెండూ లేకపోయినా పటిష్టంగా వుండే పార్టీలో కుంపట్లు పెట్టడంలో మాత్రం సిద్ధహస్తులనిపించుకుంటున్నారు మేకపాటి సోదరులు. జగన్‌బాబూ పారాహుషార్...!

# ప్రగతికి విద్య, క్రీడలు రెండుకళ్లు

పొదలకూరులోని వినాయక షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 19న నాలుగు జిల్లాల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనిషి ప్రగతికి విద్య, క్రీడలు రెండు కళ్ళులాంటివని, కాబట్టి రెంటికీ సమాన ప్రాతినిధ్యమివ్వాలని పేర్కొన్నారు. మన దేశంలో క్రీడలకు ప్రభుత్వాలు తగు ప్రాధాన్యం ఇవ్వటం లేదని, కనీసం తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రీడలవైపు ప్రోత్సహించడం లేదని అన్నారు. తాను జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా వున్నప్పుడు క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రిగ్స్ పోటీలకు నిధులు కేటాయించానని, ప్రభుత్వం బడ్జెట్‌లో క్రీడలకు నిధులు పెంచాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అయితే ప్రభుత్వాలు క్రీడల విశ్వవిద్యాలయాలను ఏర్పాటుచేసి పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహిస్తాయని తెలిపారు. పొదలకూరులో స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ పోటీలకు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కేంద్ర సహకారబ్యాంకు డైరెక్టర్ కోట మనోహర్, పొదలకూరు సిఐ రవికుమార్‌లు ఆర్థికసహాయం అందించారని షటిల్‌క్లబ్ అధ్యక్షుడు ఊకోటి లక్ష్మీనారాయణ, కార్యదర్శి నారాయణరెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో పి.రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులురెడ్డి, మద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి, గోగుల మోహన్, కోన బ్రహ్మయ్య, బూడిద బాబు, అదపాల ఏడుకొండలు, వెంకటేశ్వర్లుగౌడ్, అట్ల ప్రభాకర్, రాము, నోసరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వాకాటి శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షటిల్ పోటీలను ప్రారంభిస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

PDF Compressor Free Version



# నెల్లూరు కబుర్లు



## చైనా ఉపరాయబారిగా నెల్లూరీయుడు

చైనాకు ఉపరాయబారిగా నెల్లూరుజిల్లా కావలికి చెందిన డాక్టర్ బి.బాలభాస్కర్ నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం అమెరికాలోని భారత రాయబార కార్యాలయంలో దౌత్యాధికారిగా పనిచేస్తున్నారు. చైనాకు ఉప రాయబారిగా నియమితులైన తొలి తెలుగు అధికారి ఈయనే. 1993 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన బాలభాస్కర్ గతంలో పాలస్తీనాలో భారతప్రతినిధిగా, మధ్యప్రాచ్య, లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాల డైరెక్టర్‌గా ఈజిప్ట్, సౌదీఅరేబియాలలో పనిచేసారు. హైదరాబాదు ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిగా విధులు నిర్వహించారు. అరబ్ దేశాల్లో పనిచేస్తున్నప్పుడు చమురు విధానాలు, భద్రతపై పరిశోధనచేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి డిగ్రీ పొందారు. భారత భావి ఇంధన అవసరాలపై ఆయన రాసిన "ఎనర్జీ సెక్యూరిటీ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ - ఎ హోలిస్టిక్ అప్రోచ్" పుస్తకం ఇంధన రంగంలో విశేషగుర్తింపు పొందింది. త్వరలో ఆయన చైనా ఉపరాయబారిగా బీజింగ్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు. ఇది తెలుగుజాతికే కాక నెల్లూరీయులందరూ గర్వించే హోదా. బాలభాస్కర్‌కు 'లాయర్' శుభాకాంక్షలు.



ఈ నెల 23వ తేదీన నెల్లూరులోని స్వర్ణాల చెరువులో చేప పిల్లలను వదులుతున్న నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, మాజీకార్పొరేటర్ పిండి సురేష్ తదితరులు

## వసూళ్లకు కసరత్తు

- ⇨ నగర కార్పొరేషన్.. భలే ఆఫర్...
- ⇨ మొండి బకాయిలు వసూలుచేస్తే అవార్డులు
- ⇨ రెవెన్యూ సమీక్షలో కమీషనర్ ఆంజనేయులు



నగర మునిసిపల్ కార్పొరేషన్‌లో పేరుకుపోయిన పన్నుల బకాయిలపై బిల్ కలెక్టర్లు ఆర్ఐలు ప్రత్యేక దృష్టిపెట్టాలని మునిసిపల్ కమీషనర్ టీఎస్ఆర్ ఆంజనేయులు అన్నారు. బుధవారం రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. దాదాపు 41కోట్ల బకాయిలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయని, మీనమేషాలు లెక్కించ కుండా పన్నుల వసూళ్ళ వేగంపెంచాలన్నారు. ఆస్తి పన్ను బకాయిలు 36కోట్లు, కొళాయి పన్ను బకాయిలు 4.2కోట్లు, డ్రైనేజీ పన్నులు 77లక్షలు ఖాళీస్థలాల పన్నులు 26.48లక్షలు వరకు వున్నాయన్నారు. మార్చి నెల వచ్చేస్తున్నా రెవెన్యూలో సరైన స్పందన లేదన్నారు. జనవరి 25నాటికి తమ టార్గెట్లు పూర్తిచేసి పనితీరు కనబరచిన వారిని జనవరి 26 రిపబ్లిక్ డే నాడు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే వేడుకలలో అవార్డులకు ఎంపికచేస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ కె.భాగ్యలక్ష్మి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

## వయలార్ క్షమాపణ చెప్పాలి

### - కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ అన్నదమ్ముల్లా వున్న రాష్ట్ర ప్రజల మధ్య విభేదాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి వయలార్ రవి క్షమాపణలు చెప్పాలని వైయస్సార్‌సిపి నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదివారం డిమాండ్ చేశారు. 1950లో విప్లవకారులను అణచివేసేందుకు కేరళ నుంచి వచ్చిన మలబారు పోలీసులకు నాయకత్వం వహించి, కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో విప్లవకారులను ఊచకోత కోసిన పలనియప్పన్ వారసుడే వయలార్ రవి అని కోటంరెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా తాను మాట్లాడిన మాటలు ఉపసంహరించు కోవాలని, లేకపోతే కాంగ్రెస్‌పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరించారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్‌పార్టీ కుట్రలు చేస్తోందని అన్నారు.

## స్టేడియంలో 'వాకర్స్' వీల్‌ఛైర్స్ పంపిణీ



నెల్లూరు దర్గామిట్టలోని ఏ.సి.సుబ్బారెడ్డి స్టేడియంలో ఇటీవల వాకర్స్ అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశంలో ఐదుగురు వికలాంగులకు వీల్‌ఛైర్స్ పంపిణీ చేసారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.రాఘవేంద్రశెట్టి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నెల్లూరు రూరల్ డీఎస్పీ కె.బాలకోటేశ్వరరావు వీటిని పంపిణీ చేశారు. కార్యదర్శి ఎన్.బలరామయ్యనాయుడు 2012 సం॥లో అసోసియేషన్ కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. కోశాధికారి స్వర్ణ రమేష్, ఉపాధ్యక్షులు వి.నారాయణరావు, కె.విజయ భాస్కర్‌రెడ్డి, కమిటీసభ్యులు శ్రీనివాసరావు, వెంకటరమణ, సి.శ్రీనివాసులు, షణ్ముగరావు, వి.హజరత్‌బాబు, ఎ.దశయ్య, బి.వి.హరికృష్ణ, జి.ఓబులరెడ్డి, పి.రవిచంద్ర, ఎస్.ఎమ్.బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు నీరాజనం



విద్యార్థులకు స్కూల్‌బ్యాగులను అందజేస్తున్న బీద రవిచంద్ర

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, మాజీముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 17వ వర్ధంతిని 18వ తేదీ నగరంలో జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నీరాజనాలు అర్పించారు. ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలు జరిగాయి. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, ధర్మవరపు సుబ్బారావు, కిలారి వెంకటస్వామినాయుడు తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. హరనాథపురంలోని ఓరుగంటి రుక్మిణమ్మ మెమోరియల్ స్కూలు విద్యార్థులకు తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు అంచెల వాణి ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు తాళ్లపాక రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని నర్తకిసెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సంగీత విభావరి అందరిని ఆకట్టుకుంది. బుజబుజనెల్లూరులో తెదేపా ఎస్సీసెల్ జిల్లాఅధ్యక్షుడు బద్దెపూడి రవీంద్ర ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## 'క్యాప్'కు 'భరత్‌రెడ్డి' చేయూత



ఏఎస్పీ నాగేశ్వరరావుకు విరాళాన్ని అందజేస్తున్న దొడ్ల భరత్‌రెడ్డి

నెల్లూరు కొండాయపాలెంగేటు వద్ద గల "క్యాప్"ను ఈనెల 19న ప్రముఖ రొటేరియన్ భరత్‌కుమార్‌రెడ్డి సందర్శించి, అక్కడ చిన్నారులకున్న సౌలభ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. తన తండ్రి దొడ్ల శ్రీనివాసులరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన క్యాప్‌కు విరాళంగా 50వేల చెక్కును ఏఆర్ అదనపు ఎస్పీ ఎసీ నాగేశ్వరరావుకు అందించారు. ప్రతిఏటా తన తండ్రి స్మృత్యంకంగా ఇదే విధంగా 50వేల రూపాయలు ఇస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, హోమ్‌గార్డు డిఎస్పీ ఎస్.శ్రీనివాస్, ఎస్‌బీ సిఐ కిశోర్‌బాబు, భరత్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండీ ఆదాయం 12.8లక్షలు

నగరంలోని దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి హుండీ ద్వారా 12.8లక్షలు ఆదాయం లభించింది. మంగళవారం ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. గతేడాది అక్టోబర్ 20వతేదీ నుండి ఇప్పటి వరకు భక్తులు హుండీల్లో ఈ మొత్తాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ ఎస్.యానాదిశెట్టి, ఇన్‌స్పెక్టర్లు వెంకటరమణ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి, దేవస్థాన వ్యవస్థాపకధర్మకర్త రత్నంజయరాం, ఆలయ ప్రధానార్చకులు తంగిరాల రాధాకృష్ణశర్మ పాల్గొన్నారు.

### మెము రైళ్లను

## బిట్రగుంట వరకు పొడిగించాలి

సామాన్యులకు తక్కువఛార్జీతో ప్రయాణించే సౌలభ్యం ఉన్న మెమురైళ్లను బిట్రగుంట వరకు పొడిగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ దళిత మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.కె.జయ రాజ్ ఇటీవల నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ రైల్వేఅసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు డి.సుందరరాజన్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చ జిల్లా కార్యవర్గసభ్యులు కె.యతిరాజులునాయుడు, మెతుకు రాజేశ్వరి, ఎ.కళ్యాణ్, జె.జోసఫ్, గౌతం, ఎంహెచ్ ఆరోగ్యనాథన్, ఇ.వి.రమణయ్య, అరవ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా

## ముక్కాల ద్వారకానాథ్



అర్బన్ ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడిగా ముక్కాల ద్వారకానాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని 21న నెల్లూరు నవాబుపేట నుంచి గాంధీబొమ్మ వరకు మోటారుబైక్ ర్యాలీ నిర్వహించారు. గాంధీవిగ్రహానికి, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయం చేరుకుని అమ్మవారికి పూజలు చేయించారు. అనంతరం ద్వారకానాథ్ మాట్లాడుతూ 40లక్షల రూపాయల సొంత నిధులు ఖర్చుపెట్టి నగరంలో ఆర్యవైశ్య భవన్‌ను నిర్మిస్తానని తెలిపారు. రాష్ట్రంలోనే రెండవస్థానంలో నిలిచేటట్లు నెల్లూరులో వైశ్యుల సంఖ్య వుందని, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా వుండేలా తాను కృషి చేస్తానని తెలిపారు. ఆత్మకూరు బస్టాండు దగ్గరగల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఐలాండ్ నిర్మించేందుకు, కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని ఆధునాతనం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పబ్బిశెట్టి శ్రీనివాసులు, శేగు చెంగయ్య, శేషు, బయ్యా ప్రసాద్, సరాబు సుబ్రహ్మణ్యం, శ్రీరాం సురేష్, చినిరవి, వొమ్మిన మురళి తది తరులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version






కరెంటు-ఛార్జీలకు నిరసనగా బుధవారం నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమంలో సంతకాలు చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డా॥ పి.అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు

# నెల్లూరు 'క్యాప్'కు అంతర్జాతీయ ఖ్యాతి

## డిజిపి దినేష్‌రెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న డిజిపి దినేష్‌రెడ్డి

రాష్ట్ర డిజిపి, నెల్లూరీయుడు వేణుంబాక దినేష్‌రెడ్డి 22, 23 తేదీల్లో నెల్లూరులో విస్తృతంగా పర్యటించారు. యూనిసెఫ్, జిల్లా పోలీసుశాఖతో కలిసి పోలీసుగ్రౌండ్‌లోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాలులో నిర్వహించిన వర్క్‌షాప్ ముగింపు సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి బాలలు రేపటి మంచిపౌరులుగా తయారైతేనే మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. బాలలను క్రమశిక్షణతో, సన్మార్గంలో నడిపితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా పోలీసుశాఖ చేపట్టిన ఛైల్డ్ అండ్ పోలీస్ ప్రాజెక్ట్‌కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందని, సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ మదన్‌బి లోకూర్ సైతం మన 'క్యాప్' సంగతి తెలుసుకుని దేశవ్యాప్తంగా ఇలాంటివి ఏర్పాటు చేయాలని సూచించారని డిజిపి తెలిపారు. ఈ 'క్యాప్' క్రెడిట్ పూర్తిగా జిల్లా కలెక్టర్, ఎస్పీలకే దక్కుతుందని ఆయన అభినందించారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన గ్యాంగ్‌రేప్ ఘటన దేశానికే మాయనిమచ్చగా మిగిలిందన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పోలీసుస్టేషన్‌లో రిసెప్షన్ కేంద్రాలను బలోపేతం చేయాలని నిర్ణయించామని అలాగే ప్రతి పోలీసుస్టేషన్‌లో ఒక మహిళా కానిస్టేబుల్, ఒక హోంగార్డు వుండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

కార్యక్రమంలో ఇంకా గుంటూరురేంజ్ ఐజి రవిగుప్తా, జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, ఎస్పీ బి.వి.రమణకుమార్, ఏఎస్పీ టి.చంద్రశేఖర్‌లు ప్రసంగించారు. యూనిసెఫ్ ప్రతినిధులు డేవిడ్, రోహినా, ఛైర్మెన్ ఆఫ్ జె.జె.యాక్ట్ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనాపరుడైన డిజిపి దినేష్‌రెడ్డి తన ఇష్టదైవం దుర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానానికెళ్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే జొన్నవాడ వెళ్లి కామాక్షి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. నెల్లూరు, సండేమార్కెట్ వద్దగల సుబ్రహ్మణ్యస్వామి గుడిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే ఆయన తన స్వగ్రామం తాళ్లపూడికి కూడా వెళ్లి గ్రామస్థులతో ముచ్చటించారు.

# డబ్లియు... డబ్లియు... డబ్లియు... డాట్‌కాంలు



ఇది కంప్యూటర్ల యుగం. డెస్క్‌టాప్ నుంచి లాప్‌టాప్ వరకు ఎగబ్రాకింది. పెరుగుతున్న నాగరికతకనుగుణంగా యువత ఎక్కువగా ఇంటర్‌నెట్ కేఫ్‌లను ఆశ్రయిస్తుంది. దీనికి తగ్గట్టు లాభాపేక్షతో నగరంలో ఇంటర్‌నెట్‌కేఫ్‌లు తామరతంపరగా పెరిగాయి. యువత ఎక్కువ సమయాన్ని కేఫ్‌లకే ఉపయోగిస్తున్నారు. దీంతో ఇంటర్‌నెట్ కేఫ్ నిర్వాహకులకు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్‌కాంలు అని కాకుండా 'డబ్లియు డబ్లియు డబ్లియు డాట్‌కాం'లుగా యువతను వివిధ రకాలుగా ఆకట్టుకుంటున్నారు. గతంలో గంటకు 20, 25రూపాయలు వసూలుచేసే నిర్వాహకులు పోటీ పెరగడంతో గంటకు 15రూపాయలకు తగ్గించారు. మరికొందరైతే 10రూపాయలకు రెడీ అంటున్నారు. కొన్ని ఇంటర్‌నెట్ కేఫ్‌లు యువతను ఆకర్షించేందుకు అసాంఘిక కార్యకలాపాలకు, నీలిచిత్రాల ప్రదర్శనకు పాల్పడుతున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. కేఫ్‌లపై పోలీసులు దాడులు జరిపి, నిందితులను నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న సంఘటనలు వున్నాయి. కేఫ్‌లు నడిపే నిర్వాహకులు డబ్బే ప్రధానధ్యేయంగా కాకుండా చెడుమార్గంలో పయనించే యువతను సన్మార్గంలో పెట్టేందుకు తమవంతు కృషి చేయాల్సిన అవసరముంది.

# లీడర్ రాకతో... ఉరకలేసిన కేడర్



సోమిరెడ్డికి స్వాగతం దద్దరిల్లింది

ఇటీవలకాలంలో ఎప్పుడూ చూడని ఉత్సాహం, ఎన్నడూ ఎరుగని ఉత్తేజం తెలుగు దేశంపార్టీ కార్యకర్తల్లో, నాయకుల్లో ఈ నెల 20న బుజబుజనెల్లూరు జాతీయ రహదారిపై కనిపించింది. ఆ ప్రదేశం పసుపువచ్చని జెండాలతో నిండిపోయి మిన్నంటే నినాదాలతో హోరెత్తింది.

సింహపురి సమాచారం

తెలుగుదేశంపార్టీ అత్యున్నత స్థాయి కమిటీ అయిన పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఎంపికైన మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బెంగుళూరు నుంచి నెల్లూరుకు వస్తున్న సందర్భంగా తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, ఎమ్మెల్యే పరసా రత్నం, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిలారి వెంకటస్వామి నాయుడు, వేనాటి రామచంద్రారెడ్డి తదితర నాయకులు, తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శులు ఒట్టూరు సంపత్‌రాజా, మునుకూరు రవికుమార్‌ల ఆధ్వర్యంలో భారీసంఖ్యలో వచ్చిన కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గులాబీల గజమాల, వివిధ వర్ణాల పూమాలలతో ఆయనను సత్కరించి ఇనుమడించిన విజయోత్సాహంతో ఉరకలేస్తూ మోటారు బైక్‌లు, స్కూటర్ల మీద నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా పసుపుజెండాలతో అయ్యప్పగుడి, వేదాయపాళెం, కె.వి.ఆర్. పెట్రోల్‌బంకు, మాగుంట లే అవుట్ మీదుగా మినీబైపాస్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు అంచెల వాణి తదితర మహిళా నేతలు, కార్యకర్తలు వేదపండితుల మంత్రోచ్ఛారణ, మంగళవాయిద్యాలు నడుమ పూర్ణకుంభంతో, పుష్పగుచ్ఛాలతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి స్వాగతం పలికారు. కష్టకాలంలో సైతం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన సోమిరెడ్డికి లభించిన గౌరవంగా దీనిని భావించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నిస్సారం, నిస్తేజం మాయమై ఉల్లాసం ఇనుమడించింది. రెండుసార్లు ఎన్నికల్లో పార్టీ, మూడుసార్లు స్వయంగా ఓడిపోయినా జంకకుండా తెలుగుదేశంపార్టీకి జిల్లాలో ప్రాణంపోస్తూ పార్టీ జవజీవాలకు చిరునామాగా నిలిచిన సోమిరెడ్డికి ఇది ఒక గొప్ప గౌరవమే.

పార్టీ కార్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన సభలో సోమిరెడ్డి మాట్లాడుతూ పార్టీకి ప్రాణంగా వున్న కార్యకర్తల వల్ల తనకు ఈ స్థానం లభించిందని అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆర్టీసీ ఛార్జీలు, పెట్రోలు, డీజిలు, గ్యాస్, కరెంటు ధరల పెంపుతో విసిగిపోయి వున్నారని, వారికి ఆ బాధలు తొలగిపోవడానికి తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. దీనికి కార్యకర్తలే కృషి చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ పొలిట్‌బ్యూరో పదవి సోమిరెడ్డికి రావడం జిల్లా ప్రజల చిరకాల కోరికని, 28సంవత్సరాల తర్వాత నెల్లూరుకు ఈ స్థానం దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మాజీఎంపి ఉక్కాల రాజేశ్వరమ్మ, నాయకులు బెజవాడ ఓబులరెడ్డి, యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, నూనె మల్లికార్జునయాదవ్, కైలాసం ఆదిశేషారెడ్డి, బొమ్మి సురేంద్ర, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, పద్మజా యాదవ్, అన్నం దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డికి పొలిట్‌బ్యూరోలో స్థానం లభించడంతో జిల్లా తెలుగుదేశం కేడర్‌లోనే చెప్పలేనంత హుషారు వచ్చింది. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో వచ్చి సోమిరెడ్డికి అభినందనలు తెలుపుతున్నారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా...

# జయం మనదే...!

"దీవెనయాత్ర" చేస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి



ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైయస్‌ఆర్‌సీపీదే విజయమని, కాంగ్రెస్, టీడీపి రెండు కలసి వచ్చినా విడివిడిగా వచ్చినా వైయస్‌ఆర్‌సీపీని ఏమిచేయలేవని వైయస్‌ఆర్‌సీపీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 20వ తేదీ నెల్లూరులోని కిలారి తిరుపతి నాయుడు కళ్యాణ మండపంలో జరిగిన సర్వేపల్లి నియోజకవర్గ వైయస్‌ఆర్‌సీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్‌కు జవసత్వాలు నింపే నాయకుడు లేకనే 16సంవత్సరాల పాటు టీడీపి రాష్ట్రాన్ని ఏలిందన్నారు. 2004లో పాదయాత్ర చేసిన వైయస్‌ఆర్ మరలా కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేంత వరకు దిక్కులేదన్నారు. వైయస్ ఇచ్చిన సీట్లవల్లే కేంద్రంలో యూపీయే అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో వైయస్ వల్ల లబ్ధిపొందని కుటుంబమే లేదన్నారు. వైయస్ మరణానంతరం కాంగ్రెస్ ఆయన కుటుంబాన్ని ఇబ్బందులపాలు చేసిందన్నారు. మాట తప్పని, మడమ తిప్పని జగన్ అధినేత్రికి తలవంచక ఎదురు తిరిగినందుకు నానాఇబ్బందులకు గురిచేశారన్నారు. రాష్ట్ర ప్రజలంతా వైయస్ కుటుంబం వైపు నిలిచారని దీన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ అధినేత్రి కుట్రలు కుతంత్రాలతో జగన్‌ను జైలులో పెట్టించిందన్నారు.

రాష్ట్రం సీమాంధ్ర, తెలంగాణ అంటూ అల్లకల్లోలంగా ఉంటే కాంగ్రెస్ పెద్దలు అగ్నికి ఆజ్యం పోస్తూ ఎన్ని సీట్లు ఇస్తారంటూ లెక్కలుకట్టి రాష్ట్రాన్ని విడదీయాలని చూస్తున్నారని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఫిబ్రవరి నెల 20 నుండి దీవెనయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. 116గ్రామపంచాయితీలు, 262 గ్రామాల్లో దాదాపు 4నెలలపాటు యాత్ర సాగుతుందన్నారు. నియోజకవర్గ కార్యకర్తలకు అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విజయడైరీ మాజీ ఛైర్మెన్ సుధీర్‌రెడ్డి, పార్టీనేతలు శ్యాంప్రసాద్ [illegible] జయరామిరెడ్డి, చెంచ కృష్ణయ్య, రమణారెడ్డి, పద్మనాభరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చిన్న బ్రహ్మయ్య, గోపాల్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, మాలకొండారెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, నియోజకవర్గ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

PDF Compressor Free Version



# కోమాలోకి కేసీఆర్

గల్పిక

అది ఢిల్లీలోని టెన్‌జనపథ్. కాంగ్రెస్‌పార్టీ జెండాలు, బ్యానర్లతో కోలాహలంగా వుంది. అక్కడ భారీగా మోటార్‌సైకిళ్లు వున్నాయి. జైపూర్‌లో జరుగుతున్న 'చింతన్‌శిబిర్'కు యువకార్యకర్తలు అక్కడి నుండి బైక్‌లపై ర్యాలీగా వెళ్లనున్నారు. అప్పుడే సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్, రాహుల్‌గాంధీ, ఏ.కె.ఆంటోనీ, ఆజాద్, చిదంబరం, వయలార్ రవి, వీరప్ప మొయిలీ, అంబికాసోని, జనార్ధన్ ద్వివేది, మనీష్ తివారి వంటి నాయకులు బయటకు వచ్చారు. వారిని చూడగానే 'రాహుల్ నాయకత్వం వర్థిల్లాలి' అంటూ కార్యకర్తలు నినాదాలు చేయసాగారు. వారిలో టీషర్ట్, జీన్స్ ఫ్యాంటు, కళ్లకు నల్లద్దాలు పెట్టుకున్న ఓ వ్యక్తి ముందుకొచ్చి... మేడమ్, మా యూత్ అంతా రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాం.. అని అన్నాడు. అప్పుడు సోనియా కంటి నిండా నీళ్లు పెట్టుకుని ఓకే బాబు ఓకే... మీ నోట ఈ డిమాండ్ కోసమే నేను ఇన్నాళ్లుగా ఎదురు చూస్తున్నాను. వెంటనే రాహుల్‌బాబుకు బాధ్యతలు కట్టబెడతాం... అని, ఈ హనుమంతురావు ఎక్కడికి పోయాడు, ఉదయం నుండి ఇంట్లో కనపడడం లేదు, అందరికీ కాఫీలు తెస్తాడనుకుంటే అని పక్కనున్న అంబికాసోనితో అంది. ఆ మాట విని అంతకు ముందు ఆమెతో మాట్లాడిన యువకుడు... మేడమ్ నేనే మీరు వెదుకుతున్న హనుమంతురావుని అంటూ కళ్లకున్న అద్దాలు తీసాడు. అంతే సోనియా ఆయన్ని చూసి ఆశ్చర్యంతో... హనుమాన్‌జీ ఈ గెటప్ ఏంటి అని అడిగింది. యూత్ మేడమ్ యూత్.. మేమంతా ఇప్పుడు యూత్... పార్టీని యూత్‌బ్లడ్‌తో నింపాలని మీరే కదా చెప్పింది... అందుకనే మేమంతా యూత్ లాగా తయారయ్యాం... నేనే కాదు, నా పక్కనున్న పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, శంకర్‌రావు, ఉప్పునూతల పురుషోత్తం అందరూ యూతే అంటూ తన పక్కనున్న యువకులను చూపిస్తూ చెప్పాడు. వాళ్లు కళ్లద్దాలు తీసేసరికి సోనియా మరింత ఆశ్చర్యపడింది. పాల్వాయి, శంకర్‌రావు, ఉప్పునూతలలు జీన్స్ ఫ్యాంట్, టీషర్టుల్లో యాంగ్రీయంగ్‌మెన్స్‌లాగా వున్నారు. సోనియా వారితో... ఈ బైక్ ర్యాలీ ఎక్కడి దాకా అని అడిగింది. జైపూర్‌దాకా మేడమ్ అని వి. హెచ్. చెప్పాడు. అంతదూరం మీరు బైక్‌లు తోల గలరా అని మన్మోహన్‌సింగ్ అడిగాడు. మా యువ శక్తిని అంత తక్కువుగా అంచనా వేయొద్దుసార్ అని వి. హెచ్. అన్నాడు. జైపూర్‌దాకా బైక్‌లో అనేసరికి పాల్వాయి గోవర్థన్‌రెడ్డిలో వణుకొచ్చింది. ఆయన వి. హెచ్. చెవిలో... మనం జైపూర్‌దాకా బైకుల్లో పోవాల్సిందేనా? అని చిన్నగా అడిగాడు. దానికి వి. హెచ్... జైపూర్ దాకా మనం బైకుల్లో వెళితే మనల్ని 108 అంబులెన్సుల్లో వేసుకుని ఆసుపత్రుల్లో చేర్చాలి. మనకు అంత సీన్ లేదు. జైపూర్ దాకా పోతున్నట్లు బిల్డప్ ఇద్దాం... బైక్‌లను రైల్వేస్టేషన్‌లో పెట్టేసి జైపూరు వెళ్లే ట్రైన్ ఎక్కేద్దాం అని చెప్పాడు. దాంతో పాల్వాయి కుదుటపడ్డాడు. సోనియాగాంధీ పచ్చజెండా ఊపి వాళ్ల బైక్‌ర్యాలీని ప్రారంభించింది. కాబోయే ప్రధాని రాహుల్ జిందాబాద్ అని నినాదాలు చేస్తూ వాళ్లు బయలుదేరారు.

తర్వాత సోనియా హాల్‌లోకి వచ్చింది. కేంద్ర మంత్రులతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలంగాణ, సీమాంధ్ర నేతలు అక్కడ వున్నారు. కేంద్ర హోంమంత్రి సుశీల్‌కుమార్‌షిండే వుండి... తెలంగాణ విషయంలో తాడోపేడో తేల్చడానికి మిమ్మల్ని పిలిపించాం... తెలంగాణ ఇస్తే ఎలా వుంటుంది? ఇవ్వకపోతే ఎలా వుంటుంది? అనేదానిపై మీమీ అభిప్రాయాలు చెప్పండని కోరాడు. బీజేపీ నాయకుడు కిషన్‌రెడ్డి లేచి... తెలంగాణ ఇస్తే మాకు పనేముం టుంది... వేసేందుకు ఉద్యమాలు ఏముంటాయి... మంట మండుతుంటే చలి కాచుకోగలం గాని, బూడిద నుండి ఏం చలికాచుకోగలం అని అన్నాడు. సీమాంధ్రకు చెందిన మంత్రి శైలజానాథ్ లేచి... తెలంగాణ సమస్య వచ్చినప్పటి నుండి మాకేదో పని దొరికింది. దీనిమీద కొంతకాలం బ్రతికేస్తాం. మీరు తెలంగాణ ఇచ్చేస్తే ఇక మాకు పనేముంటుందని వాపోయాడు. ఎర్రబెల్లి దయాకర్‌రావు లేచి... మా చంద్రబాబు ఇప్పటికే రెండుకళ్ల సిద్ధాంతం ప్రతి పాదించి వున్నాడు. ఆయన చెప్పినదాని ప్రకారం కర్ర విరక్కూడదు, పాము చావకూడదు. సమస్యను సమస్యగా వుండనిస్తేనే మాకయినా మీకైనా పని వుంటుంది. సమస్యను పరిష్కరించేస్తే ఇక మనల్ని పట్టించుకునేదెవరని వాపోయాడు. సిపిఐ నారాయణ వుండి... విభజిస్తే రెండు రాష్ట్రాలలో ఉద్యమాలు చేసుకుంటుంటాం.. విభజించకపోతే ఒక రాష్ట్రంలోనే సరి పెట్టుకుంటామన్నాడు. సీపీఎం రాఘవులు వుండి... మాకు ఏదో ఒక కొత్త సబ్జెక్ట్ దొరికేదాకా ఈ తెలంగాణ అంశాన్ని పరిష్కరించవద్దని కోరాడు. చివరగా కేసీఆర్ వంతు వచ్చింది. ఇంక మేం తెలంగాణపై ఉపేక్షించేది లేదు. తెలంగాణ ప్రకటిం చకపోతే తలలు తెగుతాయి, రక్తం ఏరులై పారు తుంది, సీమాంధ్రవాళ్లను హైదరాబాద్ నుండి తరిమి తరిమి కొడతాము అని ఆవేశంగా అరవసాగాడు. అదంతా విన్న షిండే... కేసీఆర్ ఇప్పుడు ఈ రక్తపాతాల గొడవ ఎందుకుగాని... మాకెందుకొచ్చిన పీడ... మీరు అడిగినట్లే తెలంగాణ ఇచ్చేస్తాంలే అని అన్నాడు. ఆయన నోట ఆ మాట రాగానే కేసీఆర్ 'ఢబ్'మంటూ క్రింద పడిపోయాడు. ఈ హఠాత్ పరిణామంతో అక్కడ అందరూ బిత్తరపోయారు. వెంటనే 108అంబులెన్స్‌లో ఆయనను ఆసుపత్రికి తరలించారు. ఆయనను పరీక్షించిన డాక్టర్లు... ఈయన విపరీతమైన షాక్‌కు గురై కోమాలోకి వెళ్లాడు. వినకూడని మాటేదో విన్నట్లున్నాడు... అని చెప్పాడు. షిండే జరిగిందంతా డాక్టర్లకు చెప్పాడు. అప్పుడు వైద్యులు... ఈయనకు తెలంగాణ రావడం ఇష్టం లేనట్లుంది. కాని పైకిమాత్రం తెలంగాణ కావాలని ఉద్యమం చేస్తూ నటిస్తున్నట్లున్నాడు. మీరు తెలంగాణ ఇస్తారని అతను ఊహించలేదు. కాబట్టే మీరు ఆ మాట అనగానే షాక్‌లోకి వెళ్లాడు... కోలుకోవడానికి కొంత టైం పడుతుంది... ఆయన స్పృహలోకి వచ్చాక ప్రత్యేకతెలంగాణ ఇచ్చేస్తున్నారనే మాటలను ఆయన చెవిన వేయవద్దు. తెలంగాణ ఇప్పుడు లేదన్న వార్తలు మాత్రమే చెబుతుండండి... ఆయన నిదానంగా కోలుకుంటారని డాక్టర్లు చెప్పారు.

## సమర్థుడెవరు?

(మొదటిపేజీ తరువాయి)

అధిరోహించాడే తప్ప ఆయన వల్ల ఇప్పటి వరకూ పార్టీకి పెద్దగా ఒరిగిందేమీ లేదు. ప్రజలను ప్రభావితం చేయడంలో ఆయన తన సత్తాచూపిన దాఖలాలు కూడా ఎక్కడా లేవు.

రాహుల్ కన్నా రెండేళ్లు చిన్నవాడైనా ప్రజల మనసెరిగిన నాయకుడిగా జగన్ మోహన్‌రెడ్డే అన్నివిధాలా నిజమైన యువ నాయకుడంటున్నారు రాజకీయ మేధా వులు. వారసత్వం నుండిగాక సమర్థవంత మైన నాయకత్వం నుండి పుట్టిన వాడే "లీడర్" కాగలడన్నది వారి అభిప్రాయం.

రాహుల్‌గాంధీ జీవనచిత్రాన్ని గమ నిస్తే 1970 జూన్ 19న ఆయన జన్మిం చాడు. భారతదేశానికి 6వ ప్రధానిగా వుంటూ ఎల్.టి.టి.ఇ చేతిలో వీరమరణం పొందిన రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీల మొదటి సంతానం రాహుల్‌గాంధీ.

ఢిల్లీలోని సెయింట్ కొలంబస్ స్కూల్ లోనూ, డెహ్రాడూన్‌లోని డూన్ పాఠశాల లోనూ ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన రాహుల్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో అండర్‌గ్రాడ్యుయేషన్ కొరకు చేరి మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తికాగానే అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి పోయాడు. 1992లో తాను హార్వర్డ్‌లో వుండగానే తన తండ్రి రాజీవ్‌గాంధీని హత్యచేయడంతో రాహుల్‌పై ఆ హత్య ప్రభావం ఎక్కువుగానే పడింది. హార్వర్డ్ నుండి రాహుల్‌ను "రాలిన్స్" కాలేజీకి బదిలీ చేసి అక్కడ కాలేజీ యాజమాన్యానికీ, రాహుల్ భద్రతా సిబ్బందికీ తప్ప రాహుల్ గాంధీ ఎవరో కూడా ఇతర విద్యార్థులకు, సిబ్బందికీ తెలియకుండా ఆయన తన చదువును ముగించాడు. ఆ తరువాత 1995లో ట్రినిటీ కాలేజీ కేంబ్రిడ్జ్ నుండి యంఫిల్ పట్టాపొంది లండన్‌లోని "మాని టర్ గ్రూప్" అనే వ్యాపార వ్యవహార సంప్రదింపులకు చెందిన కంపెనీలో కొద్ది రోజులు ఉద్యోగం చేశాడు. 2002లో ముంబైకి చెందిన "బ్యాకప్ సర్వీస్ ప్రై లిమిటెడ్"కంపెనీలో డైరక్టర్‌గా చేరి తన విధులను నిర్వహించాడు.

తన 34వ యేట తొలిసారిగా రాజ కీయ రంగప్రవేశం చేసి అమేధి నుండి లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధిం చాడు. గాంధీ వారసుడి తొలి ఎన్నికకు లక్ష ఓట్లు మెజారిటీ అంటే అతితక్కువ సంఖ్యగా అప్పట్లో రాజకీయ మేధావులు విశ్లేషించడం ఇక్కడ గమనార్హం. 2004లో తన ప్రేమ వ్యవహారాన్ని బయటపెట్టి వెను జులా దేశానికి చెందిన స్పానిష్ ఆర్కిటెక్ట్ 'వెరోనిక్యార్టల్లి' పేరును మీడియా ద్వారా భారతీయులకు తెలియజేశాడు. అయితే విదేశీ వనితగా తాను ఎదుర్కొంటున్న సవాళ్లను కొడుకుకి తెలిపి వేరే దేశస్థురాలు కోడలుగా రావడానికి సోనియా సుముఖత చూపకపోవడంతో "భగ్న" ప్రేమికుడిగా మారి ఇంకా బ్రహ్మచారిగానే వున్నాడు. తరువాత కాలంలో మరో ఇద్దరమ్మాయిల పేరు కూడా రాహుల్ ప్రేమికురాళ్లుగా తెరపైకి రావడమే కాకుండా వారిలో ఒక మ్మాయికి వివాదాస్పదమైన సంస్థలతో సంబంధాలున్నాయన్న విషయం కూడా వార్తలకెక్కింది. పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైనప్పటికీ 2006 వరకూ దాదాపు రెండేళ్లపాటు ఎక్కడా తన వునికిని కనపడ నీయలేదు. 2007లో ఉత్తరప్రదేశ్ ఎన్నిక లలో ప్రగల్భాలతో ప్రచారం చేసి కేవలం 22సీట్లకు, 8.53శాతం ఓట్లకు కాంగ్రెస్‌ను పరిమితం చేసి పరువు పోగొట్టుకున్నాడు.

2007లో అఖిలభారత యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టి ఇటు ఇండియన్ యూత్ కాంగ్రెస్ లోనూ అటు ఎన్.యస్.ఐ.యులోనూ వున్న సభ్యత్వసంఖ్యను 2 లక్షల నుండి 25లక్షల వరకూ పెంచి ఎక్కువ స్థాయిలో యువతను ఆకర్షించగలిగాడు.

2009లో జరిగిన ఎన్నికలలో 3,33,000ఓట్ల మెజార్టీతో గెలుపొంది కొంతమేర పరువునిలుపుకున్నాడు. 2009లో కాంగ్రెస్ గెలుపు కోసం 6వారాల కాలంలో దేశవ్యాప్తంగా 125ర్యాలీలలోనూ, సభల లోనూ పాల్గొన్నాడు.

తల్లి అండతో పార్టీ దండతో తాను పదవులను అలంకరించాడే తప్ప స్వయం కృషితో ఏ మాత్రం కాదు. గెలిచిన రెండు సార్లు గాంధీ కుటుంబ వారసత్వం ఆయనను గెలిపించిందే తప్ప 'రాహుల్' సేవతో ప్రజలను మెప్పించి ఒప్పించి తెచ్చుకున్న ఓట్లు కానేకావు.

నేడు జగన్‌మోహన్‌రెడ్డి పరిస్థితి అదికాదు. 1972 డిసెంబర్ 21వ తేదీ పులివెందులలో జన్మించిన "జగన్" తాను పుట్టినరోజుకి కేవలం డాక్టర్ రాజశేఖరరెడ్డి కుమారుడు. పులివెందుల ఫ్యాక్షన్ రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తుండిన వై.యస్.రాజారెడ్డికి మనుమడు మాత్రమే. తన బాల్య విద్యాభ్యాసాన్ని పులివెందులలో పూర్తి చేసి అనంతరం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఇంటర్‌మీడియట్ వరకూ చది వాడు. నిజామ్స్ కాలేజీలో బి.కామ్ పట్టభద్రుడై అనంతరం యం.బి.ఏ కోసం అమెరికాకు వెళ్లి అక్కడ పరిస్థితులు నచ్చక తిరిగొచ్చేసి హైదరాబాదులోనే యం.బి.ఏని పూర్తి చేశాడు. తన 32వ యేటనే అంటే 2004లోనే తన తండ్రి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ విజయం కోసం ప్రచారం చేస్తుంటే, తాను తన తండ్రి విజయం కోసం కడప జిల్లాలో అహరహం శ్రమించాడు. రాష్ట్రంలో సైతం కొన్ని ప్రాంతాలలో తన తండ్రితో కలసి కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు తనవంతు ప్రచారాన్ని నిర్వహించాడు.

తండ్రి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నాటి నుండే ఓవైపు వ్యాపార వ్యవ హారాలను చూస్తూనే మరోవైపు రాజకీయ రంగంలో తన వునికిని చాటుకుంటూ కడప జిల్లాలో యువతను ఆకర్షించి నాయకుడిగా ఎదిగాడు. ప్రజాస్వామ్యంలో ప్రజలను అత్యంత ప్రభావితం చేసే రాజకీయ రంగంలో తన ప్రగతికి బాటలు వేసుకుంటూనే మరో కీలక రంగమైన మీడియాలో అడుగుపెట్టాడు. 'సాక్షి' దిన పత్రికని నెలకొల్పి అనతికాలంలోనే సంచల నాత్మక నెంబర్1 పత్రికగా సాక్షిని తెలుగు ప్రజల ముంగిళ్లలో నిలిపాడు. అదే బాటలో 'సాక్షి' టీవిని కూడా ప్రారంభించి ఇటు రాజకీయరంగంలో ఎదురులేని నాయకుడిగా ఎదుగుతున్న తన తండ్రికి ధీటుగా మీడియాలో జగన్ తన ప్రస్థానాన్ని సాగిస్తూ వచ్చాడు.

2009లో తొలిసారిగా కడప పార్ల మెంటు నియోజకవర్గం నుండి పోటీచేసి 1,75,751ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించాడు. రాహుల్‌గాంధీ తొలి ఎన్ని కతో పోలిస్తే "జగన్"కి వచ్చిన మెజారిటీ దాదాపు రెండింతలు. ఇక తాను పార్లమెంటు సభ్యుడిగా ఓనమాలు నేర్చుకుం టున్న తరుణంలోనే విధి ఆడిన వింత నాటకంలో తన తండ్రి డా॥ వై.యస్.రాజ శేఖరరెడ్డిని జగన్ కోల్పోయాడు. మొక్కవోని గుండెధైర్యంతో తన తండ్రి ఆశయ సాధనలో ముందుకు సాగాలనే దృఢ నిశ్చయంతో కాంగ్రెస్‌పార్టీ పార్లమెంటు సభ్యుడిగానే కొనసాగుతూ తన తండ్రి మరణంతో ఆగిన 'గుండెల' ముంగిళ్లకు చేరి ఇంటిదిక్కును కోల్పోయిన అభాగ్యులను ఓదార్చాలనే కార్యక్రమానికి సంసిద్ధుడ య్యాడు. నల్లకాలువ వద్ద జరిగిన తన నాన్న సంస్మరణ సభలో ప్రతి గడపకీ తానొచ్చి అందర్నీ పలకరిస్తానని మాటి చ్చాడు. మాటతప్పని మనిషిగా, మడమ తిప్పని ధీరుడి కొడుకుగా "ఓదార్పు"కు శ్రీకారం చుట్టాడు. జగన్ వెంట నడుస్తున్న లక్షలాదిమందిని చూసి కాంగ్రెస్ వృద్ధ జంబూకాలకు కుళ్లు పుట్టడం, ఆ వెంటనే "ఓదార్పు" ఆపమని మేడం చేత జగన్‌కి చెప్పించడం, మాట తప్పేదిలేదని "జగన్" అమ్మని ధిక్కరించడం... ఈ పరిణామా లన్నీ జగన్‌మోహన్‌రెడ్డిని ఒక ధీరుడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా, ప్రజలకోసం వచ్చిన వీరుడిగా ఆంధ్రుల హృదయాల్లో స్థానాన్ని కల్పించాయి.

కాంగ్రెస్ నుండి బయటకు రావడమే తరువాయి వై.యస్.ఆర్. కాంగ్రెస్‌పార్టీని స్థాపించి కడప పార్లమెంటు సభ్యుడిగా రెండవసారి తన స్వంత పార్టీ నుండి పోటీ చేసి 5,43,053ఓట్ల మెజారిటీతో సంచలనాత్మక విజయం సాధించి "ఢిల్లీ" దిమ్మ తిరిగేలా చేశాడు.

ఓవైపు ఓదార్పుయాత్రను కొనసాగి స్తూనే మరోవైపు రైతుల కోసం, విద్యార్థుల కోసం, మహిళల కోసం దీక్షలు, ధర్నాలు, ప్రదర్శనలూ నిర్వహిస్తూ ప్రజల మనిషిగా, ప్రజల కోసం వచ్చిన ప్రజానాయకుడిగా ప్రజల నుండి పుట్టిన మరో సాహసికుడిగా ఎదిగాడు. అణిచేకొద్దీ ఉవ్వెత్తున ఎగిరే కెరటంలా వస్తానని పదేపదే చెప్పూనే తన వెంట వున్న అశేష ప్రజాసముద్రంలో తానో కెరటంలానే ముందువరుసలో నిలిచాడు.

సోనియమ్మను ఎదిరించిన ధీశాలిగా, ప్రజల ఇళ్లముందుకొచ్చిన రక్షకుడిగా, గడపగడపకూ తిరుగుతూ మూలమూలకీ వెళ్తూ రాష్ట్ర ప్రజానీకం యావత్తునీ పలుక రిస్తూ భారతదేశం మొత్తంలో ఎక్కువ స్థాయిలో ప్రజల వద్దకు వచ్చిన నాయ కుడిగా కీర్తింపబడుతూ తన రాజకీయ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసు కున్నాడు. నేడు "జగన్" జైల్లో వున్నా జనంలో వున్నాడు. కాని రాహుల్‌కి ఆ సీన్ లేదు. కేవలం "గాంధీ" కుటుంబ వారసుడిగా "జనం" చూస్తారే తప్ప తమ కష్టాలను తెలిసిన నాయకుడిగా జనం ఆయనను ఎప్పటికీ భావించలేరు. వరుస బెట్టి ప్రేమలు విఫలమౌతుండడంతో గడ్డం పెంచుకుని పిచ్చోడిలా తిరుగుతుండిన "రాహుల్"కి గడ్డం గీయించి ముస్తాబు చేసి పార్టీ పదవిలో కూర్చోబెట్టింది సోనియా. పెళ్లైన తరువాత కూడా శోభనం గదిలోకి వెళ్లడానికి ఇష్టపడని పెళ్లికొడుకులా ప్రజల మధ్యకు రావడానికి అతికష్టంగానే రాహుల్ అంగీకరించినట్లు స్పష్టమౌతుంది.

జనం నుండి పుట్టినవాడే నిజమైన నాయకుడనే పదాలకి అక్షరసత్యంగా "జగన్"ని కొలుస్తారే తప్ప "రాహుల్"ని కాదు. ప్రజల మధ్య పుట్టి, ప్రజల మధ్య పెరిగి, ప్రజల నుండి నాయకుడిగా ఎదిగిన డా॥ వై.యస్.రాజశేఖరరెడ్డి కొడుకుని సమర్థుడిగా భావిస్తారే తప్ప, "బార్న్‌విత్ సిల్వర్‌స్పూన్" అన్నట్లుగా రాచరికపు ఆచారాలు కలిగిన "గాంధీ" కుటుంబంలో జన్మించిన రాహుల్‌ని ప్రజలు ఎన్నటికీ సమర్థుడిగా భావించలేరనే చెప్పవచ్చు. వయసులో రాహుల్‌కన్నా రెండేళ్లు చిన్నైనా అనుభవంలో రాహుల్‌కంటే ఇరవ య్యేళ్లు ముందున్న "జగన్"నే జనం సమర్థు డంటారు. "రాహుల్‌గాంధీ" ఈ దేశానికి ప్రధాని అవుతాడో లేదో తెలియదు కాని, వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీని మాత్రం ఖచ్చితంగా అధికారంలోకి "జగన్" తెచ్చితీరుతాడన్నది ప్రజాభిప్రాయం.

PDF Compressor Free Version



### మేషం

అశ్వని, భరణి, కృతిక 1 పాదము

వృత్తిపరంగా వ్యాపకం బాగుంటుంది. ఉద్యోగులకు పనివత్తిడి, శ్రమ ఎక్కువగా ఉంటుంది. అధికారుల వల్ల పనులు జరుగుతాయి. ఉద్యోగప్రయత్నంలో అవకాశాలు దొరుకుతాయి. క్రొత్త వస్తువులు, యంత్ర పరికరాలు సమకూరుతాయి. వ్యాపారరంగంలో శ్రమకు తగ్గ రాబడి అభివృద్ధి ఉండకపోవచ్చును. సామాన్య ఆదాయానికి లోపంరాదు. ఆర్థిక వత్తిడి ఎక్కువగా ఉంటుంది.

### వృషభం

కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1, 2పాదాలు

వృత్తి జీవనంలో శ్రమ ఎక్కువ. తీరిక దొరకదు. క్రొత్త ఆర్థికావకాశాలు చేజారిపోవచ్చును. అనుకున్న పనులకు ప్రతిబంధకాలుంటాయి. దాని వల్ల టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. ఆర్థిక పరమైన హామీలు, ఋణాలు ఇవ్వవద్దు. ఆదాయానికి మించిన ఖర్చులు, చెల్లింపుల వలన కొద్దిపాటి ఆర్థిక ఇబ్బందులుంటాయి. వ్యాపారులకు, ఉద్యోగులకు అధికారవర్గం వల్ల ఇబ్బందులుంటాయి.

### మిధునం

మృగశీర్ష 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ప్రముఖులు పెద్దలను కలుసుకొంటారు. దూర ప్రయాణాలుంటాయి. శుభకార్యాలు నిర్ణయించగల అవకాశం ఉన్నది. పెట్టుబడులపై ఆదాయం నిరాశ కలిగిస్తుంది. కుటుంబ వ్యవహారాల వల్ల ఇబ్బందులు కలుగవచ్చును. మీ ఆర్థిక అంచనాలు, వ్యవహారాలందు లోటుపాట్లుంటాయి. వ్యాపారావకాశాలు చేజారిపోవచ్చును. వృత్తిపరంగా సామాన్య ఆదాయముంటుంది.

### కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

చేపట్టిన పనులు జాగ్రత్తగా నిర్వహిస్తారు. విలువైన వస్తువులు, కాగితాలు జాగ్రత్తపరుచుకొనాలి. సామాజిక, దైవకార్యక్రమాలలో పాల్గొంటారు. బిడ్డల విద్య వివాహ విషయాలలో శ్రద్ధచూపుతారు. ఆదాయ వ్యయాలు అంచనాలకు తగ్గట్టుగా ఉంటాయి. వ్యాపార పరిశ్రమలందు మంచి అవకాశాలు దొరుకుతాయి. అవసరాలకు తగినట్లుగా మంచి నిర్ణయాలు తీసుకొనడం జరుగుతుంది.

### సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

కార్యనిర్వహణలో స్వల్ప ఆటంకాలు ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొని కొంత మానసికంగా బాగుపడతారు. కోర్టు వ్యవహారాలలో కొంత ఊరట దొరుకుతుంది. కొందరిని ఇబ్బందిపెట్టి అయినా కఠిన నిర్ణయాలు తీసుకొని మేలు పొందుతారు. స్వశక్తితోనే అనుకున్న పనులు పూర్తిచేస్తారు. వృత్తిపరంగా వ్యాపారపరంగా అవకాశాలు పొందడం ఆదాయం పెరగడం ఉంటుంది.

### కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

యంత్ర పరికరాల పనులు, వాహనాలు నడుపడంలో జాగ్రత్త అవసరం. విదేశ, దూరప్రాంత ప్రయాణాలు నిర్ణయించగలవు. క్రొత్త పథకాలతో వ్యాపారాలలో నిలద్రొక్కుకొంటారు. ఆరోగ్య విషయంగా జాగ్రత్త అవసరం. చేపట్టిన పనులను పట్టువిడుపులు పాటిస్తే సాధించుకొంటారు. సోదరవర్గంతో స్వల్ప విభేదాలుండవచ్చును. ఉద్యోగులకు అధికారులతో సత్సంబంధాలుంటాయి.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 25.01.2013 నుండి
తేది. 31.01.2013 వరకు.

ఈ వారం మేషంలో కేతువు, వృషభంలో గురువు, మిథునకర్కాటక సింహా కన్యారాశులలో చంద్రుడు, తులలో శనిరాహువులు, ధనుస్సులో శుక్రుడు, 28తేది నుండి మకరంలో శుక్రుడు, మకరంలో రవిబుధులు, కుంభంలో కుజుడు సంచరిస్తారు.

## పంచాంగము :

తేది 26 శనివారము రిపబ్లిక్ దినోత్సవము.
నిశ్చితార్థములు తప్ప ముహూర్తములుండవు.

**పుష్యమాస శుక్లపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 25 | శుక్ర | చతుర్దశి | పూర్తిగా |
| తేది. 26 | శని | చతుర్దశి | ఉ॥ గం.8.20వ॥ |
| తేది. 27 | ఆది | పూర్ణిమ | ఉ॥ గం.9.48వ॥ |

**పుష్యమాస కృష్ణపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 28 | సోమ | పాడ్యమి | ఉ॥ గం.10.47వ॥ |
| తేది. 29 | మంగళ | విదియ | ప॥ గం. 11.16వ॥ |
| తేది. 30 | బుధ | తదియ | ప॥ గం. 11.12వ॥ |
| తేది. 31 | గురు | చతుర్థి | ఉ॥ గం. 10.36వ॥ |

### తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

బంధువర్గంతో సత్సంబంధాలుంటాయి. శుభకార్యాల ప్రయత్నాలు కలిసివస్తాయి. చేపట్టిన పనులను జాగ్రత్తగా నిర్వహిస్తారు. మంచి ఆర్థికావకాశాలుంటాయి. అంది వచ్చిన అవకాశాలను వినియోగించుకొంటారు. కుటుంబ ఖర్చులు పెరిగినా, ఆదాయం బాగుంటుంది. వృత్తి వ్యాపార పరిశ్రమల రంగాలలో క్రొత్త పథకాలు ప్రవేశ పెట్టగలరు. స్టాక్ మార్కెట్ ఆటుపోట్ల నెదుర్కొంటారు.

### వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఇంటాబయట వ్యక్తులతో చికాకుగా వ్యవహరిస్తారు. వృత్తిపరంగా వ్యాపకం పెరుగుట ఆదాయవృద్ధి ఉంటుంది. పరిశ్రమలు, వ్యాపారరంగాల వారికి ఆర్థికావకాశాలు బాగుండగలవు. స్థిరాస్తులు, క్రొత్త వస్తువులు కొనే విషయంలో జాగ్రత్త అవసరం. బంధువర్గంతో వ్యవహారాలను జాగ్రత్తగా నడపండి. చేపట్టిన పనులకు ఆటంకాలు రావడం వల్ల కొంత టెన్షన్ ఉంటుంది.

### ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

బంధువర్గానికి, కుటుంబసభ్యులకు అనారోగ్య బాధలుండవచ్చును. వ్యాపారపరంగా కొన్ని అవకాశాలు చేజారవచ్చును. వృత్తివ్యాపారాలలో కష్టపడిన దానికి తగిన ప్రతిఫలముండకపోవచ్చును. ఆర్థిక వ్యవహారాలు, కుటుంబవ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. మిమ్మల్ని కాదన్నవారు కూడా అవసరాలకై మీకు దగ్గర కాగలరు. ఉద్యోగులు అధికారుల మన్నన పొందుతారు.

### మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

వృత్తి నిర్వహణలో గుర్తింపు ఆదాయం, దూర ప్రయాణాలుంటాయి. వ్యాపారవర్గాలకు మంచి అవకాశాలు క్రొత్త భాగస్వామ్యాలు, రాబడి ఉంటుంది. అధికార వర్గాలకు ప్రభుత్వ వత్తిడి పెరుగుతుంది. ఉద్యోగులకు బాధ్యతల పెరుగుదల, స్థానచలనము ఉండవచ్చును. శుభకార్యాలలో పాల్గొనడం, బంధుమిత్ర ఆదరణ వంటి శుభఫలితాలున్నాయి.

### కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

బిడ్డల శుభకార్య ప్రయత్నాలు పట్టుదలతో పూనుకుంటారు. వృత్తివ్యాపారాలలో మంచి అభివృద్ధి అవకాశాలు దొరకడం, ఆదాయం పెరగడం ఉంటుంది. చేస్తున్న పని ఏదైనా సమర్థవంతంగా నిర్వహిస్తారు. షేర్లు, పెట్టుబడి రంగాలలో లాభాలుంటాయి. క్రొత్త కాంట్రాక్టు, లీజులు లభించగలవు. రాజకీయ పలుకుబడి బాగుంటుంది. క్రొత్తగృహోపకరణాలు, అవసరములైనవి కొంటారు.

### మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

విలువైన వస్తువులు, పత్రాల విషయంలో జాగ్రత్త అవసరం. కోర్టు వ్యవహారాలలో కొంత ఊరట లభిస్తుంది. ఉద్యోగులకు అధికారులకు పనిభారం పెరిగినను, సహకారం బాగుంటుంది. అధికారిక, అనధికార ప్రయాణాలుంటాయి. అనుకోకుండా కొన్ని ఆర్థికావకాశాలు, పనులు కలిసివస్తాయి. వృత్తి వ్యాపారాలలో రాబడి బాగుండినా అవసరాలకు ఋణాలు చేయవలసి వస్తుంది.

# మాజీసైనికులకు అండగా వుంటాం

మాజీ సైనికులు, వితంతువుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని లెఫ్టినెంట్ జనరల్(ఐటీకెకె) వి.కె.పిళ్లై పేర్కొన్నారు. పోలీసు పెరేడు గ్రౌండులో ఆదివారం మాజీ సైనికుల ర్యాలీ 2013 జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిళ్లై మాట్లాడుతూ మాజీ సైనికులకు ఇళ్ళస్థలాలు, 5ఎకరాల భూమి పంపిణీ చేయించేందుకు ప్రభుత్వంతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటానన్నారు. తెల్లరేషన్‌కార్డుదారులకు పావలావడ్డీకి రుణాలు మంజూరు చేయిస్తానన్నారు. అదనపు జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ మాజీ సైనికులకు ఇళ్లస్థలాలు, వ్యవసాయ భూములు పంపిణీ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానన్నారు. పాలీక్లినిక్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మంజూరు చేస్తానన్నారు. నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశానికి సేవచేసి పదవీవిరమణ పొందిన మాజీ సైనికులకు తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు కన్నన్, సత్యం, సిద్దయ్యలు మాట్లాడారు. ఈ సందర్భంగా యుద్ధ వితంతువులను, యుద్ధంలో గాయపడిన



సైనికుల ర్యాలీలో ప్రసంగిస్తున్న పిళ్లై

మాజీ సైనికులను వి.కె.పిళ్లై సత్కరించారు. అనంతరం బ్యాండ్ పార్టీ కవాతు నిర్వహించారు. ఈ ర్యాలీలో నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలోని మాజీ సైనికులు, వితంతువులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్రిగేడియర్ వి.ఎస్.దూల్, ఆర్మీ అధికారులు జిల్లా ఎస్పీ బివి రమణకుమార్, ఎఆర్ ఎఎస్పీ ఎసి నాగేశ్వరరావు, జెసివి రామిరెడ్డి, సైనిక సంక్షేమశాఖ డైరెక్టర్ టి.స్వర్ణకుమారి, జిల్లా సైనిక సంక్షేమాధికారి ఆర్.ఆర్.నందిని, బిసి కార్పొరేషన్ ఇడి, ర్యాలీ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల అర్ధనగ్న ప్రదర్శన

తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో 20వతేదీ నెల్లూరు బారకాసుసెంటర్ నుంచి కలెక్టరేట్ వద్దకు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఆవుల నాగేంద్ర మాట్లాడుతూ ఏ పనిచేయలేక ఇబ్బందులుపడుతున్న వికలాంగులకు 1500రూపాయల వరకు ఫించన్ పెంచాలని, గ్రామాల్లోని సీలింగ్, సిజేఎస్ఎఫ్ భూములను మొదట వికలాంగులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గూడూరు వెంకటరమణ, రమణయ్య, ధన్యాసి తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా పనులు చేస్తుంటే నిలదీయండి

నెల్లూరు ఉమ్మారెడ్డిగుంట ప్రాంతంలో సిమెంటురోడ్డుకు ఈనెల 21న నెల్లూరు నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లు పనులు నాసిరకంగా చేస్తుంటే నిలదీయండని, లేకుంటే తనకు తెలియజేయమని తెలిపారు. త్వరలో కొండాయపాళెం రైల్వేగేటు దగ్గర ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టేందుకు కృషిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, మేకల నరేంద్ర, షేక్ ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.





## పెళ్లి సంబంధాలు

### వధువు కావలెను

1. 1984 జూలై 6 జననం. ఎత్తు 5'11". చదువు బి.కాం, యం.బి.ఏ. వృత్తి వ్యాపారం. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. ఆస్తివాటా 40కోట్లు. స్వస్థలం కృష్ణాజిల్లా.
2. 1985 జూన్ 19 జననం. ఎత్తు 5'8". చదువు బి.టెక్. వృత్తి వ్యాపారం. ఆస్తివిలువ 100కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం.
3. 1983 జూన్ 22 జననం. ఎత్తు 5'8". చదువు డాక్టరు యం.బి.బి.యస్(ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్). ప్రస్తుతఉద్యోగం కెన్‌బెర్రా)హాస్పిటల్ (ఆస్ట్రేలియా). పి.జి(ఎమర్జెన్సీ మెడిసిన్). ఆస్తివిలువ 2కోట్లు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
4. 1984 పెబ్రవరి 7 జననం. ఎత్తు 6'2". చదువు బి.టెక్. వృత్తి వ్యాపారం ఆస్తివాటా 20కోట్లు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్.
5. 1981 నవంబరు 30 జననం. ఎత్తు 5'8". చదువు బి.కాం, యం.బి.ఏ. వృత్తి వ్యాపారం. ఆస్తివిలువ 40కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుతనివాసం హైదరాబాద్.

### వరుడు కావలెను



6. 1990 జూన్ 4 జననం. ఎత్తు 5'5". చదువు బి.యస్.సి, యం.బి.ఏ. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తివాటా 25లక్షలు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
7. 1987 మార్చి 27 జననం. ఎత్తు 5'8". చదువు బి.టెక్.శాప్. ఉద్యోగం బెంగుళూరు. జీతం 10,000/-. ఆస్తివిలువ 20లక్షలు. ఉన్నతమైన రెడ్డి వ్యవసాయ కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
8. 1987 మే 21 జననం. ఎత్తు 5'3". చదువు యం.సి.ఏ(చెన్నై). ఉన్నతమైన రెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివిలువ 1కోటి. స్వస్థలం నెల్లూరుజిల్లా.
9. 1990 డిసెంబరు 1 జననం. ఎత్తు 5'3". చదువు బి.టెక్. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివాటా 5కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
10. 1988 జూన్ 10 జననం. ఎత్తు 5'61/2". చదువు యం.బి.బి.యస్. ప్రస్తుతం రెసిడెంట్ డాక్టరు అపోలో, హైదరాబాద్. ఆస్తివిలువ 15కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ప్రస్తుతనివాసం హైదరాబాద్.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413. పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
ఫోస్ట్‌బాక్స్ నెం.4. C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ఫ్లాట్ నెం. 1 & 2. మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



# డివిజన్ గూడూరు వార్తలు

## గ్రేహౌండ్స్‌కు సురేష్‌కుమార్



గూడూరు డిఎస్పీగా 14నెలలక్రితం నియమితులైన కె.సురేష్‌కుమార్ గ్రేహౌండ్స్‌కు బదలీ అయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా వీరిని గ్రేహౌండ్స్‌కు బదలీ చేశారు. గూడూరు డిఎస్పీగా 14నెలలక్రితం గూడూరులో నియమించిన డిఎస్పీ కె.సురేష్‌కుమార్ గూడూరులో ఇసుక మాఫియా దాడులు, ఎర్రచందనం, స్మగ్లింగ్ నివారణ, పేకాట క్లబ్‌లపై దాడులు వంటివి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొన్నారు. అతి తక్కువ సమయంలో ఈయన బదలీకావడం పట్ల సర్వత్రా చర్చనీయాంశమైంది. దీనికి రాజకీయ ప్రాముఖ్యత లేకపోయినప్పటికీ రాష్ట్రంలోనే అతిపెద్ద పోలీస్ డివిజన్‌కు నియమితులైన సురేష్‌కుమార్ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిం చారన్న పేరు సంపాదించుకొన్నారు. గూడూరు డివిజన్‌లో ప్రధానంగా ఎర్రచందనం స్మగ్లింగ్ ఇటీవల కాలంలో ఎక్కువకాగా దాని నిరోధానికి డివిజన్‌లోని ఎస్సైలను సమాయత్తంచేసి వాటిని అదుపుచేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు.

## గూడూరు లయన్స్ సేవలు అభినందనీయం



బాలముద్దయ్యను సన్మానిస్తున్న వైజెపి లయన్స్‌క్లబ్ సభ్యులు

గూడూరు వైజెపి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమిశెట్టి ఫంక్షన్‌హాలులో సోమవారం నాడు సాయంత్రం పలుసేవా కార్యక్రమాలు జరిగాయి. సరస్వతి శిశుమందిరం విద్యార్థులకు విద్యాదానం క్రింద 5,000/-రూపాయలు అందజేయడం జరిగిందని, లయన్స్ ఎస్.ఎల్. ఎన్‌బాబు దాతృత్వంతో 20మంది పేద మహిళలకు చీరలు అందజేయడం జరిగిందని తదుపరి గూడూరు, చిల్లకూరు మండల ఆఫీసుకు పలు సిమెంటు బెంచీలు అందజేయడం జరిగిందని, ఎస్‌కెఆర్ కాలేజీ దగ్గర వున్న రామాల యానికి జోన్‌చైర్మెన్ ఆర్.వి.రావు మైక్ ఇచ్చినట్లు వైజెపి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వై.గురునాథం "లాయర్"కు తెలిపారు. తరువాత లయన్స్‌క్లబ్ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నరైన ఎం.జె.ఎఫ్ లయన్. డా॥జి.బాలముద్దయ్యను వైజెపి లయన్స్‌క్లబ్ ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో సెక్రెటరీ ఎస్.ఎ.సత్యానందస్వామి, ట్రెజరర్ వెంకట సుబ్బయ్య, సీనియర్ సభ్యులు ఎస్.ఎల్.ఎన్.స్వామి, ఎస్.ఎల్.ఎన్.బాబు, ఆర్.వి.రావు, మురళీనాయుడు, వై.మంజులమ్మ, పి.వి.సుధాకర్, వేణురెడ్డి, పి.వి.సుబ్బారావు, ఎం.ఆర్.కె.రాజు, వై.సుబ్రహ్మణ్యంరాజు, నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సర్‌ఛార్జీలు రద్దుచేయాలి



ప్రజల నుండి సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

వినియోగదారుల పాలిట గుదిబండగా మారిన విద్యుత్ సర్‌ఛార్జీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. 19వతేదీ స్థానిక టవర్‌క్లాక్ సెంటర్‌లో విద్యుత్ వినియోగదారుల నుండి సంతకాలు సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఐ.జనార్ధనరెడ్డి, ఎ.కేశవులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయలేని ఈ అసమర్ధ ప్రభుత్వం సర్‌ఛార్జీల పేరిట వేలాది రూపాయలు వసూలు చేయడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. విద్యుత్ కోతలు, సర్‌ఛార్జీలు, డెవలప్‌మెంట్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. 2012-11సంవత్సరంలో వాడుకున్న విద్యుత్‌కు ఇంధనం ఖర్చు అదనమయిందని, ప్రస్తుతం కట్టేబిల్లులలో కట్టండని అదనపు ఛార్జీలు వేసి బిల్లులు ఇస్తున్నారని, ప్రస్తుతం వస్తున్న కరెంటు బిల్లులు కట్టలేక ప్రజలు అవస్థలు పడుతుంటే సర్‌ఛార్జీల పేరిట అదనపు బిల్లులు వసూలు వేయడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

కార్యక్రమంలో సిపిఎం, సిఐటీయు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త డిఎస్పీగా హనుమంతరావు

సికిందరాబాద్‌లో రైల్వే డిఎస్పీగా పనిచేస్తున్న పి.హనుమంతరావు గూడూరు డిఎస్పీగా నియమితులయ్యారు. ప్రస్తుత గూడూరు డిఎస్పీ సురేష్‌కుమార్ గ్రేహౌండ్స్ శిక్షణ కొరకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో హనుమంతరావు వచ్చారు. ఇంతకు ముందు ఈయన పెళ్ళకూరు, నెల్లూరులలో ఎస్సైగా పనిచేసివున్నారు. 23వ తేదీ ఉదయం గూడూరు సబ్‌డివిజన్ కార్యాలయంలో ఆయన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

## రైతుబజార్‌ను వాడుకోండి

గూడూరు పరిసర ప్రాంతాల్లో పండించుకొంటున్న కూరగాయలను రైతుబజార్‌లో గిట్టుబాటు ధరకు విక్రయించుకొని రైతు బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలని గూడూరు సబ్ కలెక్టర్ జె.నివాస్ కోరారు. 20వతేదీ ఆయన గూడూరు రైతుబజార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పరిసర ప్రాంతాల వారు పండించిన కూరగాయలను రైతు బజార్‌లో కాకుండా రోడ్డుమార్జిన్‌లో విక్రయించటం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. రైతుబజార్‌లో ప్రత్యేకస్థానం కల్పిస్తే దానిని సద్వినియోగం చేసుకొనకుండా ఇంకా చాలా మంది రోడ్డుమార్జిన్‌లో వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, ఇందువల్ల వాహనదారులకు ఇబ్బందులు కలుగుతాయని తాను రైతు బజార్‌లో దాదాపు 59మంది రైతులకు స్థానం కల్పిస్తే ఇక్కడ వ్యాపారాలు నిర్వహించు కొనకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తంచేశారు. ఇకపై ప్రతి ఒక్కరు రైతుబజార్‌లోనే వ్యాపారాలు నిర్వహించుకొనాలని ఆయన సూచించారు. ఆయన వెంట కమీషనర్ జి.సి.సుశీలమ్మ, డి.ఇ. సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

## జైలు అదాలత్‌లో... 2కేసులు పరిష్కారం



రిమాండ్‌ఖైదీని విచారిస్తున్న న్యాయమూర్తి

వివిధ కేసుల్లో రిమాండ్ ఖైదీలుగా జైలులో ఉన్న వారికి ప్రభుత్వపరంగా రిమాండ్ కాలాన్ని పరిశీలించి వారి విడుదలకు అవకాశం కల్పించనున్నట్లు గూడూరు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ సి.మురళీధర్ అన్నారు. 19వతేదీ ఆయన గూడూరు సబ్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారి కోసం జైల్ అదాలత్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో నేరాలు చేసి జైలుపాలైన నిరుపేదలు న్యాయవాదిని సమకూర్చుకోలేని వారి పరిస్థితిని సమీక్షించి వారికి న్యాయసహాయం చేసేందుకు జైలుఅదాలత్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జైల్‌అదాలత్‌లో రెండు కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. వీరి రిమాండ్ కాలాన్ని శిక్షా కాలంగా పరిగణించి వారు చేసిన నేరాన్ని అంగీకరించినందున వారి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. ఈయన వెంట గూడూరు సబ్ జైలర్ అస్లాం ఉన్నారు.

# మూ'వీ'క్షణం

## 'రామ్'తో కష్టమే




'భోణి', 'శీనమాల్', 'మిస్టర్ నూకయ్య' చిత్రాల ద్వారా తెలుగు తెరకు పరిచయమైన కృతి కర్బంద 'ఒంగోలుగిత్త' సినిమాలో రామ్ పక్కన చేస్తుంది. ఈ సినిమాలో రామ్ పక్కన డ్యాన్స్ చేయడానికి చాలా కష్టపడ్డానని ఆయన స్పీడ్‌ని అందుకోవడం చాలా కష్టమేనని అంటోంది కృతి.

## త్రివిక్రమ్‌తో ఇంకోసారి

గతంలో పవన్ కళ్యాణ్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన 'జల్సా' ప్రేక్షకులను హుషారెత్తించింది. వీరి కాంబినేషన్‌లోనే రెండో సినిమా మొదలైంది. రిలయన్స్ ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలసి బి.వి.యస్.యన్. ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకి దేవిశ్రీ సంగీతం అందిస్తున్నాడు.



## సాగర్‌లో సంగ్రామం



యంగ్‌టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న 'బాద్షా' షూటింగ్ ఇప్పుడు సాగర్ పరిసరాల్లో జరుగుతుంది. ఎన్టీఆర్, నవదీప్‌లపై ఫైటింగ్ సీన్స్‌ను ఇక్కడ చిత్రీకరిస్తున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను బండ్ల గణేష్ నిర్మిస్తున్నారు. తమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు.



## శ్రీవారి సన్నిధిలో 'నాయక్'

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తన సతీమణి ఉపాసనతో కలిసి సోమవారం తిరుమలలోని శ్రీవారిని దర్శించుకున్నాడు. 'నాయక్' చిత్రం సాధించిన విజయానికి దేవుడుకి కృతజ్ఞతలు చెప్పుకోవడానికే తాను తిరుమలకు వచ్చినట్లు ఈ సందర్భంగా విలేకరులతో చెప్పాడు. ఈ యేడాది 'జంజీర్', 'ఎవడు' చిత్రాలు విడుదల కానున్నాయి. వీటిలో 'జంజీర్' బాలీవుడ్‌లో చరణ్‌కు మొదటి చిత్రం.



## 'దోపిడీ'కి నాని వాయిస్

గత కొన్నేళ్లుగా టాలీవుడ్‌లో ఆరోగ్యవంతమైన ఒక ట్రెండ్ నడుస్తుంది. కొంత మంది ప్రధానహీరోలు మరొకచిత్రానికి డబ్బింగ్ చెప్పడం పవన్ కళ్యాణ్ 'జల్సా'కి మహేష్‌బాబు వాయిస్‌ఓవర్‌తో మొదలైంది. తాజాగా వరుణ్ సందేశ్, సందీప్ కిషన్ ప్రధానపాత్రలో రానున్న 'డి ఫర్ దోపిడీ' చిత్రంలో హీరో నాని వాయిస్‌ఓవర్ ఇవ్వనున్నారు. ఇప్పటికే ఆయన డబ్బింగ్ చెప్పినట్లు తెలుస్తుంది.

## 'బాహుబలి' బ్రహ్మాండం

తన కెరీర్‌లోనే 'బాహుబలి' బిగ్గెస్ట్ హిట్ కానుందని సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి అంటున్నారు. యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో దగ్గుపాటి రానా నెగిటివ్‌షేడ్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ భారీబడ్జెట్ సినిమాకి దాదాపు 70కోట్లు ఖర్చవుతుందని అంచనా.



## సూపర్‌స్టార్‌తో 'లీడర్'

ప్రతిఒక్క డైరెక్టర్ కూడా సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో ఒక సినిమా అయినా చేయాలని కోరుకుంటాడు. శేఖర్ కమ్ముల కూడా ఆ కోరికను బయటపెట్టాడు. ఇటీవల రజనీకాంత్ జీవితచరిత్ర పుస్తకావిష్కరణలో పాల్గొన్న శేఖర్ కమ్ముల 'లీడర్' సినిమాను తమిళంలో ఆయన్ను హీరోగా పెట్టి రీమేక్ చేయాలనుకుంటున్నట్లు చెప్పాడు.



# పద్యాన్ని బ్రతికిస్తున్న "పద్యకళాపరిషత్"



వి.హజరత్‌బాబును సత్కరిస్తున్న అతిథులు



మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తికి సత్కారం

నెల్లూరు పద్యకళాపరిషత్ ఆధ్వర్యంలో నెల్లూరు పుర మందిరంలో 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించిన ఆంధ్రమహాభారత ఉపన్యాసాలు వైభవంగా ముగిసాయి.

మూడురోజుల పాటు సాగిన ఈ ఉపన్యాసాల్లో భాగంగా తొలిరోజు 16వ తేదీ ప్రముఖ ఉపన్యాసకులు మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి భీష్మపర్వం- ప్రథమాశ్వాసంపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా చీమకుర్తి వెంకటేశ్వరరావు రచించిన 'తెలుగుతోట' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. డాక్టర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం స్మృత్యంకంగా జరిగిన ఈ సభకు యస్.ఆర్.కె.స్కూలు అధినేత పి.కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పద్యకళాపరిషత్ అధ్యక్షుడు మెట్టు రామచంద్రప్రసాద్, కార్యదర్శి వేణుగోపాలయ్య, కోశాధికారి బి.వి.నరసింహం, సభ్యులు నలుబోలు బల రామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రెండవరోజు 17వ తేదీ భీష్మపర్వం - ద్వితీయశ్వాసంపై మధురభారతి మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి ఉపన్య సించారు. ఈ కార్యక్రమానికి 'లాయర్' వారపత్రిక అధినేత తుంగా శివప్రభాత్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథు లుగా శాసనమండలి సభ్యుడు విఠపు బాలసుబ్రహ్మణ్యం, మురళీకృష్ణ70 హోటల్స్ యం.డి వీరిశెట్టి హజరత్‌బాబు విచ్చేసారు. సభాపోషకులుగా ప్రపంచ తెలుగుమహాసభల కన్వీనర్ నలుబోలు బలరామయ్యనాయుడు, నలుబోలు కామేశ్వరరావులు వ్యవహరించారు. నలుబోలు మల్లయ్య నాయుడు స్మృత్యంకంగా ఈ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపన్యాసకులు మల్లాప్రగడ, టీటీడి హిందూ ధర్మప్రచార పరిషత్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మల్లెల గురవయ్య లను సత్కరించారు.

మూడవరోజు 18వ తేదీ భీష్మపర్వం - తృతీయా శ్వాసంపై ప్రముఖ ఉపన్యాసకులు మల్లాప్రగడ ఉపన్యసించారు. 'లాయర్' వారపత్రిక వ్యవస్థాపకులు స్వర్గీయ తుంగా రాజగోపాలరెడ్డి స్మృత్యంకంగా చివరిరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభాధ్యక్షులుగా వాకాటి విజయకుమార్‌రెడ్డి, ముఖ్యఅతిథులుగా వేగూరు శ్రీనివాసులురెడ్డి, తుంగా శివప్రభాత్‌రెడ్డిలు విచ్చేసారు. ఈ సందర్భంగా మల్లాప్రగడను, వేగూరు శ్రీనివాసులురెడ్డిని నిర్వాహకులు, ముఖ్యఅతిథులు సత్కరించారు. ఈ మూడురోజుల కార్యక్రమాలలో పద్యకళా పరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్రప్రసాద్, కార్యదర్శి మోపూరు వేణుగోపాలయ్య, సహాయ కార్యదర్శి చీమకుర్తి వెంకటేశ్వరరావు, కోశాధికారి బి.వి.నరసింహం, నలుబోలు బలరామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ రథచక్రాలు కదిలాయ్



రథయాత్రకు పోటెత్తి వచ్చిన భక్తులు

అంతర్జాతీయ శ్రీ కృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో 19వ తేదీ నెల్లూరు నగరంలో జగన్నాథ రథయాత్ర నేత్రపర్వంగా జరిగింది. ఏసి సెంటర్‌లో రథాన్ని ఉంచి విశేష పుష్పాలతో అలంకరించారు. బలరామకృష్ణులు, సుభద్రాదేవి విగ్రహాలను రథంలో కొలువుతీర్చారు. అనంతరం 51రకాల నైవేద్యాలను స్వామికి సమర్పించారు. హరే రామ... హరేకృష్ణ అంటూ మహిళలు, పెద్దలు, చిన్నపిల్లలు, విదేశీభక్తులు భగవన్నామస్మరణం చేస్తుండగా ఇస్కాన్ బృందం శుభాలను పూరిస్తుండగా రథచక్రాలు ముందుకు కదిలాయి. రథానికి ముందు ఒంటెలు, గుర్రాలు, విన్యాసాలు చేస్తూ అందరిని ఆకర్షించాయి. మహిళల కోలాట ప్రదర్శనలు చేస్తుండగా, చిన్నారులు జడకోలాటాలు, నృత్య ప్రదర్శనలు చేస్తూ ముందుకు సాగారు. ఏసి సెంటర్ నుంచి యాత్ర ట్రంకురోడ్డు, గాంధీబొమ్మ, విఆర్‌సీ, ఆర్‌టీసీ, బొల్లినేని మీదుగా దర్గామిట్ట టీటీడి కల్యాణమండపానికి చేరుకుంది. టీటీడి కల్యాణ మండపంలో రథాన్ని ఉంచి భక్తులకు దర్శనానికి అనుమ తించారు. హాజరైన వేలాదిమంది భక్తులకు అన్నసంతర్పణ గావించారు.


ఈ కార్యక్రమంలో విదేశాలకు చెందిన ఇస్కాన్ ప్రతినిధులు భక్తి సిద్ధాంతిదాస్, ఉత్తమ శ్లోకదాస్, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి కౌసల్యమ్మ, ఇస్కాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవతి రమణదాస్ విజయవాడ అధ్యక్షులు రామ్‌మురారిదాస్, సికింద్రాబాద్ ప్రతినిధులు సహదేవ్ దాస్, మహాశృంగదాస్ తదితరులు పాల్గొన్నారు. ఇస్కాన్ నెల్లూరుశాఖ అధ్యక్షులు సుఖదేవ్‌స్వామి పర్యవేక్షణలో ఈ రథయాత్ర అత్యంతవైభవంగా జరిగింది.

భళా...

# బంగారంతో సూక్ష్మకళ

## ముసవ్వీర్ అద్భుతసృష్టి





అతి సూక్ష్మ కళకు స్వర్ణ కాంతులీడి అద్భుతాలు సృష్టించాడు నెల్లూరులోని జెండావీధికి చెందిన స్వర్ణకారుడు షేక్ ముసవ్వీర్(46). ముసవ్వీర్‌కు సూక్ష్మంగా ఏదో సృష్టించాలని తపన. ఎంత కష్టమైనా అనుకున్న పనిని సాధించేంత వరకు నిద్రపోడు. ఏదైనా సాధించి మెప్పించడంతో దిట్ట. తనదైన వృత్తిలో సూక్ష్మకళకు జీవంపోశాడు. బంగారంతో అతిసూక్ష్మ ప్రయోగాలకు నాంది పలికాడు. పేదరికం వెంటాడుతున్నా ఆర్థిక స్థోమత అంతంత మాత్రమే అయినా తాను అనుకున్న పనిని అకుంఠిత దీక్షతో నెరవేర్చడమే ధ్యేయంగా తన కళలు మెరుగులు దిద్దుకుంటూ దూసుకుపోతున్నాడు. కేవలం 8వ తరగతి వరకు మాత్రమే చదువుకున్న ముసవ్వీర్ తండ్రి అబ్దుల్ రహమాన్ స్కూటర్ మెకానిక్‌గా పనిచేస్తూ 1986లో అకాల మరణం పొందాడు. దీంతో తల్లి మల్లికా బేగం 6మంది సోదరీమణుల కుటుంబ భారం ముసవ్వీర్‌పై పడింది. ఎన్నో కష్టాలతో ఇద్దరు సోదరీమణులకు వివాహం జరిపించాడు. మరో నలుగురు సోదరీమణులకు వివాహము చేయాల్సివుంది. తాను వివాహం చేసుకుంటే తల్లికి, సోదరీమణులకు సరైన న్యాయం చేయలేమోనని బాధ అతనిని వెంటాడుతోంది.

1982 నుండి బంగారం పనిచేసుకుంటూ అతికష్టం మీద జీవనం సాగిస్తున్నాడు. తన వృత్తిలో ఏదైనా ఒక వినూత్నమైన సృష్టిని సాధించాలనుకున్నాడు. తలచిందే తడవుగా బంగారంతో అతి సూక్ష్మ ప్రయోగాలకు శ్రీకారం చుట్టాడు. మొట్టమొదటిసారిగా కేవలం 1300మిల్లీగ్రాముల బంగారంతో 139 అక్షరాల జాతీయగీతం పదాలను లిఖించాడు. 1400మిల్లీగ్రాములతో జాతీయ పతకాన్ని బంగారంతో అతి సూక్ష్మంగా రూపొందించి అందరి ప్రశంసలు, మన్ననలు అందుకున్నాడు. 500మిల్లీగ్రాములతో జెండా వందనాన్ని, అంతరిక్షంలో రాకెట్ ప్రయోగాలు సందర్భంగా పియస్ యల్‌వి-21ని ఒక గ్రాము బంగారంతో, ఇదే విధంగా పలురాకెట్ ప్రయోగాల సమయంలో అనేక రాకెట్ ప్రతిమలను లిఖించి పేరు ప్రఖ్యాతలు సంపాదించాడు.

వినాయకచవితి పర్వదినం సందర్భంగా 1800మిల్లీగ్రాములతో 9రకాల స్వర్ణగణ నాథులను తయారుచేశాడు. 2గ్రాములతో బడిబాటను, 1800మిల్లీగ్రాములతో బంగారు రథాన్ని కులమతాలకు అతీతంగా అతిసూక్ష్మంగా బంగారంతో తయారుచేసి ప్రశంసలు అందుకున్నాడు. 800మిల్లీగ్రాములతో తాజ్‌మహల్, 1300మిల్లీగ్రాములతో సైకిల్, 500మిల్లీగ్రాములతో మహిషాసురమర్ధిని, 300మిల్లీగ్రాములతో చర్చిని, 200మిల్లీగ్రాములతో మేరీమాత, 100మిల్లీగ్రాములతో ఏసుశిలువ, 100మిల్లీగ్రాములతో సమైకాంధ్ర, 150మిల్లీగ్రాములతో ఇండియా, పాక్ జెండాలు, 100మిల్లీగ్రాములతో శివలింగం, 100మిల్లీగ్రాములతో లండన్ ఒలంపిక్ లోగో, 130మిల్లీగ్రాములతో మక్కా మదీనాలోగో, 100మిల్లీ గ్రాములతో గ్లోబు, 200మిల్లీగ్రాములతో పాదరక్షలు తయారుచేసి శెహభాష్ అనిపించుకున్నాడు.

రొట్టెలపండుగ సందర్భంగా ఆర్థిక స్తోమతలేక 3గ్రాముల వెండితో బారా షహీద్ దర్గాను సృష్టించి ఘనకీర్తిని సాధించాడు. ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతంగా జరగాలని 3గ్రాములు వెండి, 300మిల్లీగ్రాముల బంగారంతో తెలుగుతల్లి విగ్రహాన్ని తయారుచేశాడు. నెల్లూరు తెలుగు మహాసభలు ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ చేతులమీదుగా తెలుగుతల్లి ప్రతిమను ఆవిష్క రించారు. ఈ మధ్య ఢిల్లీ మహానగరంలో మృగాళ్ళచేతిలో బలైన నిర్భయకు సంతాప సూచకంగా 300మిల్లీగ్రాములతో చంద్రునిపై కరిగిపోతున్న కొవ్వొత్తి నిర్భయ ప్రతిమను తయారుచేసి నివాళులు అర్పించాడు.

**అవార్డులు...పురస్కారాలు:** రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ చేతులమీదుగా ముసవ్వీర్ ప్రతిభా పురస్కారాలను అందుకున్నాడు. జాతీయ గీతంకుగాను ఇండియా బుక్‌ఆఫ్ రికార్డు-2012ను అందుకున్నాడు. అమేజింగ్ వరల్డ్ రికార్డుకు ఎంపికకావడం కూడా జరిగింది. నగరంలోని ప్రముఖుల నుండి ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నాడు.

బంగారంతో అతి సూక్ష్మంగా ప్రపంచ దేశాల జాతీయపతాకాలను తయారు చేయడం, ఎప్పటికైనా గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదుకావడమే లక్ష్యం అంటున్నాడు ఈ స్వర్ణకారుడు షేక్ ముసవ్వీర్ అతని చిరకోరిక ఫలిం చాలని, సింహపురి కీర్తిప్రతిష్టలను దేశం నలుమూలల ఇనుమడింపజేయాలని ఆశిద్దాం!




PDF Compressor Free Version



## పనికిరాని భూమి(వేస్ట్‌ల్యాండ్)లో...

# పనికొచ్చే పనులెన్నో చేయొచ్చు...!



డా॥ ఏ.జగదీష్

మన దేశంలో వున్న కోట్లాది ఎకరాల వృధా భూమిని "స్పెషల్ ఎకనమిక్ జోన్"లుగా మార్చేసి వేలాది పరిశ్రమలను నెలకొల్పి లక్షలాదిమందికి ఉద్యోగాలిస్తామని ప్రగల్భాలు పలుకుతున్న మన ప్రభుత్వాలు ఆ పరిశ్రమలకు అవసరమైన విద్యుత్‌ను ఎక్కడి నుండి తేవాలో అని ఆలోచించలేకపోవడం సిగ్గుచేటైన విషయం.

దేశంలో వున్న పనికిరాని భూమి(వేస్ట్‌ల్యాండ్)ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆలోచించకుండా అర్థంలేని వింత పోకడలను అవలంబించి అనుకున్న లక్ష్యాలను సాధించలేక చతికిలపడిపోతుండడం మనం గమనిస్తున్న వాస్తవం.

వేస్ట్‌ల్యాండ్ అట్లాస్ ఆఫ్ ఇండియా-2005, ఎన్.ఆర్.ఎస్.ఏ. లెక్కల ప్రకారం దేశంలో 5,52,692చ॥కిలోమీటర్ల పనికిరాని భూమి ఉందని అంచనా. మొత్తం దేశం విస్తీర్ణం 32,87,263 చ॥కిలోమీటర్లు కాగా ఆంధ్రప్రదేశ్‌లో 45,267 చ॥ కిలోమీటర్లు. ఈ భూమి నుండి ఇంధనాన్ని ఉత్పత్తి చేసే మొక్కలను పెంచలేమా?

భారతదేశం వంటి విశాలదేశంలో బయో ఫ్యూయల్, బయోగ్యాస్‌కు చాలా అవకాశాలున్నాయి. ఇప్పటివరకు ఎథనాల్‌ను చెఱకు, మొక్కజొన్నల నుండి ఉత్పత్తి చేస్తున్నారు. వీటివలన సాగుబడి అవుతున్న పొలం విస్తీర్ణం తగ్గుతోంది. ప్రకృతిలో అతితక్కువ వర్షపాతంలో పెరిగే పలు ఉపయోగాలు కల్గిన మొక్కలున్నాయి. అందులో ముఖ్యంగా పేర్కొనదగినవి అగేవ్(కిత్తనార, కలబంద), ఒపున్షియా(నాగజముడు).

కిత్తనారను కేవలం పొలం గట్ల వెంబడి పశువులు రాకుండా పెంచుతున్నారు. దీనిద్వారా నారను తీసి పలుపులు నేస్తున్నారు. మెక్సికోలో లక్షల ఎకరాల్లో ఈ కిత్తనారను పెంచుతున్నారు. ఇందులో సెల్యులోజ్ ఉండటం వలన బ్రెజిల్ దేశంలో కాగితం తయారుకు, ఆల్కహాల్(షుగర్) ఉండటం వలన మెక్సికోలో బయో ఫ్యూయల్‌గా ఉపయోగిస్తున్నారు. కిత్తనార నుండి హెకోజెనిన్ అనే స్టెరాయిడ్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. ఫిలిప్పైన్స్‌లో డిప్‌డ్ర అనే పేరుతో వస్త్రాలను నేస్తున్నారు. (ఈ వస్త్రాలకు తడి అంటకపోవడం విశేషం). కెన్యా, టాంజానియా దేశాలలో కిత్తనారను ముక్కలు చేసి ఎండపెట్టి కాంక్రీట్‌లో మిక్స్ చేస్తున్నారు. ఇందులో నార ఉండటం వల్ల బైండింగ్ ఎనర్జీ ఉంటుంది.



కిత్తనార 'కామ్' (క్రాస్ లూసియన్ ఆసిడ్ మెటబాలిసమ్) వల్ల నీటి వృధాను తగ్గిస్తుంది. ఈ మొక్క రాత్రిపూట కార్బన్‌డయాక్సైడ్‌ను పీల్చుకొని (స్టొమాటా, ఆకులను విచ్చుకొనడం) పగలు మూసుకొంటాయి. దీనివల్ల ఈ మొక్కకు ఎక్కువ నీరు అవసరముండదు.

ఒపున్షియా(నాగజముడు) తక్కువ వర్షపాతంలో పెరుగుతుంది. దీని నుండి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేయవచ్చు. మెక్సికోలో ఎక్కువ విస్తీర్ణంలో ఈ మొక్కలను పెంచుతున్నారు.





ఈ బయోగ్యాస్ నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే యంత్రాలు (మెగావాట్ సైజు) చైనా నుండి లభ్యమవుతాయి. తక్కువ ఎండ తగిలే జర్మనీ, డెన్మార్క్, నెదర్లాండ్స్ బయోగ్యాస్ నుండి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంటే "సన్‌బెల్ట్"లో వున్న మన దేశంలో ఇప్పటి వరకు ఏ చర్య జరగకపోవడం విచారకరం.



మన దేశంలో పలు ప్రాంతాలలో దట్టంగా అల్లుకొన్న మొక్క "వాటర్ హైసెన్త్" (గుర్రపుడెక్క). మన రాష్ట్రంలో క్రిష్ణా, గోదావరి డెల్టాలో కొల్లేరు సరస్సులో 308 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ గుర్రపుడెక్క ఆవరించి ఉంది. ఇది దాదాపు సంవత్సరంలో 8నెలలు లభ్యమవుతుంది. ఈ గుర్రపుడెక్కలను (80శాతం) పశువుపేడ(20శాతం) కలిపి బయోగ్యాస్ పెద్దఎత్తున ఉత్పత్తి చేసి టర్బైన్ల ద్వారా విద్యుదుత్పత్తి చేయవచ్చు. సూర్యరశ్మి తక్కువగా లభించే జర్మనీ, డెన్మార్క్ దేశాలు బయోగ్యాస్ ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నాయి.







ఇండోనేషియా, థాయిలాండ్ దేశాలు గుర్రపుడెక్కల నుండి నార తీసి ఎంతో అందమైన ఫర్నీచర్‌ను తయారుచేసి అమెరికా, యూరప్ దేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. ఈ గుర్రపుడెక్కలను సేకరించేందుకు యంత్రాలు కూడా ఇప్పుడు అందుబాటులో వున్నాయి.

నేను ఇజ్రాయిల్ దేశంలో పర్యటించాను. అక్కడ 'కిబ్బుట్జ్' అనే పేరుతో కమ్యూన్లు ఉన్నాయి. ప్రతి కమ్యూన్‌లో అన్ని సదుపాయాలు సమకూర్చబడుతాయి. మన దేశంలో ఇప్పుడు స్పెషల్ ఎకనామిక్ జోన్స్ (సెజ్‌లు) వున్నాయి. ఇలాగే "ఆగ్రో ఎకనామిక్ జోన్స్" (ఎజ్)లను ఏర్పరచి, నిరుద్యోగులకు వ్యవసాయంలో శిక్షణ నిచ్చి, కో-ఆపరేటివ్స్‌ను (10మంది నుండి 50మంది) ఏర్పరచి వారికి వేస్ట్‌ల్యాండ్ మంజూరు చేయుటం వలన, వృధాగా వున్న భూమిలో తక్కువ వర్షపాతంలో పెరిగే కిత్తనార, నాగజముడు, జట్రోపాలను సాగుచేయవచ్చు. దీనివలన నిరుద్యోగ సమస్య కొంత వరకు తీరడమే కాకుండా, ప్రకృతిలో క్లైమేట్ చేంజ్‌ని అదుపుచేయవచ్చు. వృధాభూమి సాగుబడి చేయవచ్చు. ఎక్కడికక్కడ బయోఫ్యూయల్, బయోగ్యాస్‌ను తదుపరి విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు.

మహాత్మాగాంధీ ఎప్పుడో "ఆగ్రో ఇండస్ట్రీస్" గ్రామ ప్రాంతాలలో నెలకొల్పాలని సూచించారు. ఆయన చూపించిన అహింసా మార్గాన్ని ఆయన నేర్పించిన సిద్ధాంతాల్ని ఆయన సంకల్పించిన ఆశయాల్ని అన్నింటినీ మనం తుంగలో తొక్కి యేడాదికి రెండు సార్లు జనవరి 30న, అక్టోబర్ 2న ఆ మహానుభావుడిని స్మరించుకుంటున్నామే తప్ప ఆయన ఆకాంక్షలను నెరవేర్చడంలో మాత్రం వెనుకబడిపోయి వున్నాం. మహాత్మా క్షమించు...!

# కె.వి.ఆర్ స్మారకోపన్యాసం

నెల్లూరు టౌన్‌హాల్లో ఈనెల 27వతేదీ సాయంత్రం 5.30గంటలకు కెవిఆర్ స్మారకోపన్యాసం జరుగుతుంది. ప్రపంచీకరణ భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్ళు అనే అంశంపై వక్త ఎస్.శేషయ్య (ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం) ఉపన్యసిస్తారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా సియస్ఆర్ ప్రసాద్(విరసం) వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా కెవిఆర్ సాహిత్యవ్యాసాలు-1, పుస్తకాన్ని రాచపాళెం చంద్రశేఖరరెడ్డి ఆవిష్కరిస్తారు. 1928 మార్చి 23న పుట్టి 1998 జనవరి 15న అమరుడైన కెవిఆర్ అర్థశతాబ్దం పాటు కొనసాగించిన సాహిత్యపరిధి విశాలమైంది. ఆయన కవిగా, విమర్శకుడుగా, పరిశోధకుడుగా, నాటకకర్తగా, తెలుగు సాహిత్య లోకంలో సుప్రసిద్ధుడు. కెవిఆర్ జీవితసహచరి శారదాంబ కెవిఆర్ సాహిత్యకృషికి ఎంతగానో తోడ్పడ్డారు. అందుకే ఇద్దరి పేర్లు మీద కెవిఆర్ శారదాంబ స్మారక కమిటీ ఏర్పాటయింది.

# నెల్లూరులో 85వ గీతా జ్ఞానయజ్ఞం



కాకినాడ శ్రీ పీఠం వ్యవస్థాపకులు పరిపూర్ణానంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో జనవరి 27 నుండి ఫిబ్రవరి 4 వరకు నెల్లూరు విఆర్‌సి మైదానంలో సాయంత్రం 6.30గంటల నుండి 8గంటల వరకు 85వ గీతాజ్ఞాన యజ్ఞములు నిర్వహిస్తున్నారు. శ్రీ మద్భగవద్గీత 12వ ఆధ్యాయం భక్తి యోగము అంశంపై స్వామి ప్రవచనం గావిస్తారు. 28వతేదీ నుండి టౌన్‌హాలులో ఉదయం 7గంటల నుండి 8గంటల వరకు ఆధ్యాత్మిక సాధన అంశంపై అనుగ్రహభాషణగావిస్తారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.






# జిల్లాలో పోలీస్ పనితీరు భేష్

### డిజిపి దినేష్‌రెడ్డి

జిల్లాలో నేరాలు తగ్గాయని, పోలీసుల పనితీరు బాగుందని డిజీపీ దినేష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన గుంటూరు రేంజి ఐజి రవిగుప్తా, ఎస్పీ బివి రమణకుమార్‌తో కలసి విలేకర్లతో మాట్లాడారు. డిజిపి మాట్లాడుతూ నేరాలు స్థాయికంటే రికవరీలు బాగా సాధించారని 2012 ముగింపుకు 80.12శాతం రికవరీలు చేయడం చెప్పుకోతగ్గ విషయమన్నారు. ఏ పోలీసుస్టేషన్‌లోనైనా స్వలాభం కోసం పంచాయితీలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన సెక్షన్లు విధించి జైలుకు పంపాలన్నారు.

### అన్ని పోలీస్ స్టేషన్‌లలో మహిళా రిసెప్షన్

జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో మహిళా రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటుచేస్తామని డిజిపి దినేష్‌రెడ్డి తెలిపారు. అందులో ఓ మహిళా కానిస్టేబుల్, హోంగార్డుతో పాటు ఔట్‌సోర్సింగ్ కింద మరో మహిళను నియమించి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. గత 25ఏళ్ళుగా మహిళా పీసీలకు పదోన్నతులు లేవని, రెండేళ్ళుగా తాము పదోన్నతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

### పోలీసు ప్రతిష్ఠను పెంచండి

ప్రజలమన్ననలు పొందేలా పోలీసు ప్రతిష్ఠను పెంచాలని డిజిపి సూచించారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలతో ఆయన నేరసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదుచేసి రసీదును తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి జైలుకు పంపాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్లోని సిఐలు, ఎస్సైలు ఉదయం, సాయంత్రం రోడ్లపై ఉంటూ విధులు నిర్వహించాలని, రాత్రిళ్ళు గస్తీలు పెంచాలన్నారు. ఈ సమావేశంలో గుంటూరు రేంజి ఐజి రవిగుప్తా, ఎస్పీ రమణకుమార్, ఎఎస్పీ ఎల్‌టి.చంద్రశేఖర్, డిఎస్పీలు వెంకటనాథ్‌రెడ్డి, బాలవెంకటేశ్వరరావు, రాజమహేంద్రనాయక్, సిఐ రాంబాబు, సిసియస్ సిఐ వీరాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.